The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండపత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందారూ ౬-౦-౦ అర్థ „ „ ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD Dn. MONDAY 14-5-1934 103451	ఒకవారముతరువాత ప్రాతపత్రిక కోరినట్లైన వెలకు పరిమితిలేదు.

సంపుటము ౯ } శా. శ. ౧౮౫౬ శ్రీ భావనామసం॥ జవైశాఖ శు॥ ౧ సోమవారము ౯-౫-౫౩ ఫ. { సంచిక ౩

డి గైడ్ రైల్ రోడ్ ఫీడర్ లైన్సు కంపెనీ, లిమిటెడ్

The Guide Rail Road Feeder Lines Co., Ltd.,

(ఇండియా కంపెనీ ఆక్టు 7, సంవత్సరం 1913 క్రింద రిజిస్టరు చేయబడినది

[ఆల్‌మట్టీ—తల్లికోటలైను] ప్రాస్పెక్టసు **Almatti, Talikote Line**

మంజూరు చేయబడిన మూలధనము రూ 800,000 లు. హిస్సా ఒక్కింటికి రూ 100 ల చొప్పున 8000 హిస్సాలుగా విభజింపబడెను.

డైరెక్టర్లు

[1] రాజా, ధోండ్ రాజా, బహద్దుర్, [రాజారాయరాయన్ సంస్థాన]
బి. ఏ., బారిష్టరుగారు, హైదరాబాదు-దక్కను

[2] రాజా శ్రీనివాసరావు, కార్వానకరు
బి. ఏ. బారిష్టరుగారు, హైదరాబాదు- దక్కను.

[3] యస్. జి. తౌటిరెడ్డి, ఇంజనీరు,
జమీందారు, హైదరాబాదు- దక్కను

[4] యస్. సీ. తాంబ్రేలీ, వ్యాపారస్థులు, షోలాపూరు జిల్లా

[5] ఆర్. వి. కుర్లే, వ్యాపారస్థులు, షోలాపూరు.

[6] యస్. డి. పటేలు, మిల్లుయజమాని, ముద్దేబిహాల్, బిజాపూరుజిల్లా

[7] హుసేనగౌడ, పటేలు, భూస్వామి దద్‌నాల్, బిజాపూరుజిల్లా

ఇంజనీర్.— సి స్కెలిటన్ యస్క్వైర్, యమ్. అండు యస్. యమ్. రైల్వేకంపెనీయందు పెనషను పుచ్చుకొన్న యగ్జిక్యుటివు ఇంజనీయరు, ఆల్‌మట్టీయొక్క గైడ్ రైలురోడ్డు పేటెంటు

రిజిస్టరుడు ఆఫీసు:— ఆల్‌మట్టి, బీజాపూరు జిల్లా,
బొంబాయి రాజధాని.

మేనేజింగు ఏజంట్లు:— యస్. జి. టౌటు అండుకంపెనీ
1239 ఆబిదురోడ్డు, హైదరాబాదు- దక్కను.

బ్యాంకర్లు

[1] ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా, లిమిటెడ్,
హైదరాబాదు- దక్కన్.

[ ] ది. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్
హైదరాబాదు- దక్కన్.

[3] ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు- దక్కను.

[4] ఆర. సీతారాం, బ్యాంకర్సు ఆబిదు బిల్డింగ్సు,
హైదరాబాదు- దక్కను.

ఆడిటర్లు

మెసర్సు మాండీ అండుకో, ఇన్‌కార్పొరేటెడ్
అకౌంటెంట్సు [లండను], బొంబాయి.

ఉద్దేశ్యము, ప్రయోజనము

(1) దేశముయొక్క ఐశ్వర్యము వ్యాపారముమీద ఆధారపడి యుండును. వ్యాపారమునకు రాకపోకలసౌకర్యము అవసరము. ఎక్కువజనము నివసించునట్టి ప్రాంతములలో పట్టణపట్టణములకు వ్యాపార సౌకర్యములు కలుగజేయుటకుగాను రైల్వేసదుపాయములున్నవి. కాని జన బాహుళ్యములేని గ్రామములయందు వ్యాపారవృద్ధికై యిట్టి రైల్వే సౌకర్యములు లేవు. ఇట్టిసదుపాయములు చౌకలో ఏర్పాటు చేయబడవలెను. యమ్ అండు యస్. యమ్ రైల్వే కంపెనీయందు, యగ్జిక్యూటివు యింజనీయరుగానుండి, పెన్షను పుచ్చుకొన్న సి. స్కెలిటనుగారు ఎక్కువ వ్యయప్రయాసలుపడి 'ది గైడ్ రైలురోడు ఫీడర్ లైన్సు' సిస్టమును కనిపెట్టిరి. ఈసిస్టమునందు మీటరు గేజు రైలుకగు ఖర్చులలో ఒకటింట అయిదవపాలు, బ్రాడ్‌గేజుకగు ఖర్చులలో ఒకటింట ఎనిమిదవపాలు ఖర్చగును. ఇట్టి చౌక రైల్వేలైనులవలన గ్రామస్థులకు ముఖ్యమైన రైల్వేపట్టణములతో వ్యాపార సంబంధములు గలుగ జేసికొనుటకు సౌకర్యములు ఏర్పడెను. స్కెలిటన్‌గారు తమ యీ క్రొత్త గైడు రైల్వే పద్ధతిని లండనులో కొంతమంది గొప్ప రైల్వే యింజనీయరులకు చూపి వారిమెప్పు పొందియుండిరి.

(2) పైనదహరింపబడిన సౌకర్యములను జనులకు కలుగజేయుటకుగాను "ది గైడ్ రైలురోడు ఫీడరులైన్సు కంపెనీ లిమిటెడ్" స్థాపించబడినది. ఈకంపెనీకి బొంబాయి ప్రభుత్వము, ఆల్‌మట్టినుండి తాళికోటవరకు 33½ మైళ్లు ఫీడర్‌లైను వేయుటకు 12 అక్టోబరు 1933 వ గజెటుద్వారా అనుమతి ఇచ్చియుండెను.

(3) ఈ ఫీడర్‌లైను వేయుటకు సుమారు రూ 500,000 లు కావలసియుండును. ఈలైను వేయుటకు కావలసిన సామానులు చౌకధరలో కొనుటకు ఏర్పాటులు చేయబడియున్నవి. ఆల్‌మట్టియందు స్థాపింపబడు కర్మాగారము [workshop] నందు హాల్, మరియు ప్రయాణీకుల డబ్బాలు తయారుచేయబడును. ఇంజనులు మాత్రము యూరోపునుండి తెప్పించబడును. ఈ ఫీడర్ లైను సిస్టమును కనిపెట్టిన స్కెలిటనుగారు తమకు కావలసియున్న (రూ. [illegible]0000-) రాయల్టీ హక్కులను వదలుకొనుటయే గాక యీకంపెనీకి సహాయముచేయుటకు గూడ ఒప్పుకొనియున్నారు.

[4] రైల్వేకు వచ్చు ఆదాయమును బట్టిచూడగ, ఈ పడబోవు లైనుకు సంవత్సరమునకు రూ 75,000 లు ఆదాయము వచ్చును గావున హిస్సాదారులకు నూటికి పది రూపాయిలచొప్పున, అంతకంటె ఎక్కువలాభము ప్రతిసంవత్సరము పంచిపెట్టుటకు వీలుగానుండును. ఇదిగాకను ఈలైనుకు సమీపములో షాబాదుబండలు నానావిధములైన రంగులుకలవి గలవు. తొందరలో వాటి ఎగుమతివల్లన లైనుయొక్క ఆదాయముతిప్పక అధికముకాగలదు.

[5] ఈలైనుకు 50సంవత్సరములవరకు బొంబాయి ప్రభుత్వమువారు మోనాపలీ యిచ్చినందునను, మరిన్ని నమ్మకమైన వ్యాపారమగుటవలనను ఈకంపెనీయందు హిస్సాదార్లకు నష్టమువచ్చుటకు ఏమియు అవకాశములేదు. ఈయేబదిసంవత్సరముల తరువాత ప్రభుత్వమువారు కంపెనీని తీసుకొన దలచినయెడల ఆరుమాసముల నికరపు ఆదాయము యొక్క యావరేజికి 25 రెట్లు ఇచ్చి తీసుకొనవలసియుండును.

[6] ఈలైనుకు ప్రస్తుతము రూ 500,000 లు మూలధనము గావలసియుండును. కావున యీధనము ఒక్కొక్కటి రు 100 ల విలువగల5000 హిస్సాలుగా సమకూర్చబడినది. ఇట్టి షేర్లలో 400 హిస్సాలను మేనేజింగు ఏజంట్లు కొనియున్నారు.

హిస్సాలపైకము ఈ క్రింది విధముగా చెల్లించబడవలెను దరుఖాస్తుతో నూటికి 10 రూ. తక్కిన కిస్తులు డైరెక్టర్లు అవసరమును బట్టికనీసము రెండేసిమాసముల వ్యవధితో వసూలు చేయుదురు.

[7] కంపెనీ నిబంధనలు, ఒడంబడిక రిజిస్టరుచేయబడిన ఆఫీసునందు ఆఫీసుకాలములో పరీక్షించవచ్చును.

[8] హిస్సాల దరుఖాస్తులు కంపెనీయొక్క రిజిస్టర్డుఆఫీసునకుగాని లేక యీక్రింది స్థలములకుగాని పంపవచ్చును.

[అ] యస్. జి. టౌటు అండుకంపెనీ, మేనేజింగు ఏజంట్సు,
1239 ఆబిదురోడ్డు, హైదరాబాదు దక్కన్.

[బి] యస్. సీ. తాంబ్రలీ, బాలాపేట, షోలాపూరు.

నోటు:—హిస్సాలు మంజూరీచేయబడనియెడల, డిపాజిటుసొమ్ము వాపసుచేయబడును. కొన్నిహిస్సాలుమాత్రమే మంజూరు చేయబడినయెడల, మిగత ఉన్నడిపాజిటురకము బాకీవున్నకిస్తుల క్రింద జమకట్టుకొనబడును.

[9] ప్రాస్పెక్టసులున్ను, దరుఖాస్తుఫారములును రిజిస్టర్డుఆఫీసులోగాని పైనజెప్పిన ఏజెంటు ఆఫీసులలోగాని ఆఫీసుకాలములో దొరకును.

మెస్సర్స్. జి. టౌటు అండు కంపెనీ
మేనేజింగ్ ఏజంట్సు, ది. గైడ్‌రైల్‌రోడు, ఫీడర్‌లైన్సు కంపెనీ లిమిటెడ్,
1239 ఆబిదురోడు, హైదరాబాదు [దక్కన]

S G TOUT & COMPANY,
Managing Agents, 1239 Abid Road, Hyderabad, Dn
for The Guide Rail-Road Feeder Lines Company Limited,
Almatti, Bijapur District.

జాబులు

గిల్లిదండ ఆట ఆంధ్రులే కనిపెట్టినారు

జయచంద్రగారు ఆంధ్రచారిత్రక పరిశోధకమండలి పత్రికలో నిట్లువ్రాసినారు

గిల్లిదండాట నిజముగా హిందువుల జాతీయ ఖేలనము ఇది హిందూస్థానమంతటను ఆడుచున్నారు. కాని యిదెవ్వరు కనిపెట్టిరో తెలియదు ఈయాట నేనును బాల్యావస్థలో ఆడినాను. అప్పుడునాకు తెలుగు తెలియదు తర్వాత వేంకటరామయ్య అనువారు కాంగ్రెసులో పరిచయముకాగా వారి సహవాసమున కొంత నేర్చుకొంటిని, కొంతకాలము తర్వాత నారసుపట్టణములో నివాసముచేయుచుంటిని ఒకనాటిసాయంకాలము చిన్నపిల్లలు గిల్లిదండాట ఆడుటజూచితిని. గిల్లనుకొంటిని వాడుగిల్లను తనస్థానమునకుండు అంతరాళమును దండతో కొలిచినప్పుడు ఏడుమారులు కొలుచుచు మరల ప్రారంభించుచుండెను ఈఏడుసంఖ్యల నిట్లుచ్చరించుచుండును ఒకట్, రెండ్, మూడ్, నాల్, అంక్, బంగి, జకర్ ఈ జకర్‌తో నిలిపి మరల ఒకట్ రెండ్ అని ప్రారంభించుచు ఈపదములలో మొదటి నాలుగు తెనుగుపదములు తక్కినమూడుపదము లెచ్చటివో తెలియదు నేను ఆటకాండ్రను నివేమి పదములనియడిగితిని. „మాకేమియు„ తెలియదు ఈయాటలు నిట్లే ప్రాచీనమునుండి లెక్కపెట్టుదురు అని చెప్పిరి నాలుగైదేండ్ల తర్వాత యిదేసంఖ్యావాచకములను లాహోరులో గిల్లిదండఆటలలో వాడుటనుచూచితిని ఈకారణములచే నీయాట యాంధ్రులదనియు, మొదట వీరే కనిపెట్టిరనియు విశ్వసించుచున్నాను

కోమట్లు మూడవజాతివారు కారట!

మతెవరు ఎవరో ... ...

ఆంధ్రచారిత్రక పరిశోధకమండలి పక్షమున వెలువడు త్రైమాసికపత్రిక ౮ వాల్యూము ౨-౩ భాగములలో శ్రీ సీతారామయ్యగారు „గవరజాతి„ ని గురించి వ్రాయటం వారిలో చేరిన జాతివిశేషమే యీకోమటిజాతి యనియు యీ కోమట్లు ఆదిలో ఆంధ్రులు కారనియు బెంగాలునుండి ౧౦౦౦-౧౨౦౦ వందలఏండ్లక్రిందట వచ్చినవారనియు నిరూపించియున్నారు. అందలి ముఖ్యాంశము లెవ్వియన —

గవరులును కోమట్లును బెంగాలునుండి వచ్చినవారు వీరిరువురికీ భేదమేమన గవరు మాంసముతిందురు కోమట్లలో కళింగకోమట్లుతప్ప తక్కినవారు మాంసముతినరు గవరలు జందెములులేవు వీరికున్నవి. కోమట్లు తాము వైశ్యులమని చెప్పుకొందురు ఇతరప్రాంతపు బేహారులను బనియా [వణిక్ సంభవము] మహాజన్ సేట్ అనిపిలువబడగా మన ఆంధ్రులలో వీరిని కోమటియని దేలవ్యవహరింతురు. కోమటిని బచ్చు చేరియనియు నందురు. కోమటియను పదము గోమతినుండివచ్చెనందురు అనగా ఆవులపాలించువారని యందురు మరికొందరు సంస్కృత „కుమతి„ పదమునుండి కోమటితద్భవముగా నేర్పడెనందురు, కన్యకాపురాణములో నీక్రింది శ్లోకమున్నది

అర్యోయజా వైశ్యళ్ప • గోమఠోద్యానవివచ
వీకన్యామానిషైశ్యాహాం• సంజ్ఞితానిచపౌరుషాత్

ఇందు గోమఠశబ్దమువాడికలదు, శ్రావణ బెళ్గోళలోని జైనమఠము పేరు గోమఠమని యుండెను, ఒకకాలమున కోమట్లు జైనులై యీమతము నవచేరియుండిరి. అందుచే గోమటీలు అనిపేర్వడి తుదకు కోమటియని పరిణమించినదని యొకసిద్ధాంతము, కాని యిదిక్షేమంజసముగా కన్పరాదు.

కోమట్లలో నానాశాఖలున్నవి. యజ్ఞకోమటి. గవరకోమటి. కళింగకోమటి చేతికోమటి, విదురకోమటి, రాయిపాకకోమటి వగైరా, ఈపేరులన్నిటివలన కోమట్లు మొదలు యొకేస్థానమునుండి నానాప్రాంతములలోనికి వెళ్ళి యాస్థలనామముల దాల్చిరని తెలియవచ్చెడి.

అస్సలు విధమేమన కోమట్లు మొదలు కామరూప [అసాం] లోని కామటాపురమునుండి వలసవచ్చిరి. గౌడ [బెంగాలు] కామరూప (అసాం) రెండును నొకటి ప్రక్కనొకటి యున్నవి, అందువల్లే గౌడమునుండి వచ్చినవారు గవరలు కామటానుండివచ్చినవారు కోమట్లుఅని తెలియబడిరి. మొదలు వైదికులు కోమట్లు నానాశాఖలవారై యుండిరి కాని తర్వాత వీరు కష్టాలతో సమానులుగాజొచ్చిరి.

బలోతాదారుల కర్తవ్యములు

మనరాష్ట్రములోని గ్రామములందు, మంగలి చాకల కుమ్మరి తంబళి, కమ్మరి, మాల, మాదిగ, మున్నగు కులముల వారికి సర్కారువారు ఇనాము భూములను అనుభవించు కుటుంబము ల ఆరంభమున ఒకటియో రెండోయుండినను కాలక్రమమున పెరిగి ఎన్నియో కుటుంబములైనవి, కొద్దిగా నియ్యబడిన యీభూములను గురించిపోత్తు అయినందున ఒక్కొకకుటుంబమునకు భాగము గావచ్చు భూమి చాలతక్కువైై జీవనోపాధికి ఏమాత్రము చాలకుండ అయిపోయినది వారు వేరుపనులుచేసికొని పొట్టపోసికొనవలసిన వారైనారు!

ఇది యిట్లుండగా, గ్రామములలో యిట్టి యినాముభూములను [వీటినే బలోతాఅనియు వీటిని అనుభవించువారికి బలోతాదారులనియు పేర్లు] అనుభవించు కులములవారితో విపరీతముగా వెట్టిచాకిరి చేయించుకొనుపద్ధతి ఆరంభమైనది పని చేయించుకొనువారు, ఎవరుఅని అడుగవలసిన అవసరములేదు! పటేలు పట్వారీలు, దేశముఖు దేశపాండ్యాలు, తహసీలుకచ్చేరినుండివచ్చు చప్రాసీలు మొదలు పై అధికారులందరికిని ఈ బలోతాదారులు దాసానుదాసులు సర్కారుఉద్యోగస్తుడు గ్రామమునకు రాగానే ఈ బలోతాదారులను ఉద్యోగిని వచ్చుట వారితో ఇష్టమువచ్చిన విధమున సేవలను చేయించుకొనుట, చేయుటలో ఏమాత్రము అటంకము జరిగినను బూతులుతిట్టుట, చావగొట్టుట అవలీల! ఉద్యోగస్తులకు గడ్డి తెమ్మట, కట్టెలు తెమ్మట, వండిపెట్టుట, చల్ల పాలు తెచ్చియిచ్చుట, గుడ్లు కోళ్లు వేటలు, చొప్ప మొదలగునవి యిచ్చుట ఎంతయనక వారయనక మాటలు నోవకొని పోవుట యివియన్నియు, ఇంకను ఎంతో నీచములగు పనులుచేయుట వారికి విధాయకమైపోయినది.

ఇట్టిపనులు చేయవలసిన నిర్బంధము వారికి కలదా యనువిషయమును విచారించువారెవరు? ఇతర ఉద్యోగస్తులుపోని ఎప్పుడైనా ఒకసారి వస్తారుగాని గ్రామస్తులకు పటేలుపట్వారీలు దేశముఖు దేశపాండ్యాలబాధ వారికినదలుట ఈజన్మమున లేదుకదా అధికారులైనవారందరు వీరికి సమాధానము చెప్పుటఏమనగా, „బిడ్డా, పనిచేయనంటే తప్పుతుందా, బలతో తీసుకొనుటములేదా?” అని ఈనోరులేని పేదవాండ్ల కష్టములు మితిమీరియున్నవి అయితే ఈ బలోతాగారులు సర్కారి ఇనాములు అనుభవించుచూవున్న దోషమునకు ఏఉద్యోగస్తుడువచ్చినా వానికి చాకిరీ వెట్టిచాకిరి, చేసి తీరవలసినదేనా? సర్కారీపనులు ఏవైనా చేయవలసిన భారము ఈ బలోతాదారులపైన కలదా? అనుప్రశ్న మాలుజారి అధికారులయొద్దకు ఒకసారి వచ్చినది [౧౩౩౬ ఫ] కాని మాలుజారి కార్యదర్శిగారు దానిని స్పష్టపరచలేదు ఒకగస్తీ జారీచేసిరి దాని సారాంశము „ఇప్పుడు! ఎట్లాజరుగుతున్నదో అట్లాగే జరుగనిండు” అనునదియు

కాని ఇటీవల [illegible] [illegible] [illegible] నుపారము సర్కారు [illegible] [illegible] తాకీదు [illegible] [illegible] ఒక గ్రామములోని చాకలి [illegible] సర్కారువారు [illegible] [illegible] సర్కారు ఉద్యోగస్తులు దౌరావచ్చినప్పుడు [illegible] రు, వారికివంట చేయించుతూ వున్నారు [illegible] తూ వున్నారు మాకు పైనయిచ్చు [illegible] „మేము చెయ్యవలెనా? మాగతేమి? „ అని [illegible] సర్కారు అధికారులు జవాబుయిచ్చినదేమనగా [illegible] వారు బలోతాయినాములు అనుభవించుతూ వున్నారుగనుక ఈ వెట్టిచాకిరి చేయవలెను ఇష్టములేకపోతే యినాములు వదులుకోవలెను „

దీనిపైన పైగస్తీద్వారా యీక్రిందివిధముగా ఆజ్ఞ యిచ్చినారు

„బలోతాయినాములు సర్కారీఉద్యోగస్తులకు జీతము తీసికొకుండా వెట్టిచాకిరి చేయుటకుగాను యియ్యబడినవి కావు గ్రామములో అన్నివిధములైన పనివాండ్లు వుండవలెను కాని గ్రామస్తులపనులు జరుగవుగదా అన్ని గ్రామములు ఆబాదు చేయునప్పుడును, తరువాతను సర్కారువారు ఇట్టి యినాములు ప్రోత్సాహముకొరకు యిచ్చినారు గ్రామస్తులు పనివారిచే చేయించుకొని వారికియీయవలసిన ప్రతిఫలమును సర్కారువారు యిప్పించుచున్నారు అట్టిసర్కారువారికి అవసరము కలిగినప్పటికైనను సరే, పిలిచినప్పుడు హాజరగుటకు మాత్రమే యీయినాముభూములు వారు అనుభవించుచున్నారు సర్కారువారిపనిచేసినచో వారికివేరే ప్రతిఫలముయిచ్చి తీరవలయును„

ఈవిధముగా ఆజ్ఞయిచ్చి యికముందు పటేలు పట్వారీలు బలోతాదార్లతో వెట్టిచాకిరి తీసుకొనకూడదనియు, సర్కారి ఉద్యోగస్తులకు వెట్టిచాకిరీ చేయించకూడదనియు కఠినముగా ఆజ్ఞాపించినారు, కనుక గ్రామస్తులగు బలోతాదారులు ప్రభుత్వమువారిఆజ్ఞలను బాగుగా తెలిసికొని వర్తించవలసినది ప్రతిఫలముతీసికొని పనిచేయవలసినదని సర్కారువారి ఆజ్ఞకాని బలోతా యినాములు అనుభవిస్తున్నాము కదా అని ఎవరికీగాని సర్కారుఉద్యోగస్తులకు యియినసరే వెట్టిచాకిరి చేయవలసిన భారము వారియందులేదు

సర్కారువారిపై నీమనము యీగస్తీజారీచేసి పేదలను బలోతాదారులపైన అనుగ్రహముచూపిరి దివానీశాఖ వారుకూడా ఇట్టిగస్తీజారీచేసినచో కోరులేని పేదలకు బాల ఉపకారముండును

జిల్లాల వార్తలు

వరంగల్లు సహకారసమావేశము

వరంగల్లు ప్రాంతముయొక్క సహకారసమావేశము కరీంనగర్ జిల్లాలోని మంథెనలో మే ౩, ౪ తేదిలలో జరుగును

అమరచింత సంస్థానము విడుదల

రాజా శ్రీరామ్ భూపాలుగారు చనిపోగనే ఆయన భార్యయగు రాణిభాగ్యలక్ష్మమ్మగారి ప్రార్థనపై కోర్టుఆఫ్ వార్డ్సువారు స్వాధీనపరచుకొనిన అమరచింత సంస్థానము కోర్టుఆఫ్ వార్డ్సు చట్టముయొక్క ౨౪ వదఫా ప్రకారము మంత్రిసభవారి యుత్తరవుల ననుసరించి జూన్ ౫ వ తేదిన విడుదలచేయబడును.

కంచనపల్లిలో కత్తితుపాకులతో డాకా

మెదకుజిల్లాలోచేరిన కంచనపల్లియను గ్రామములో ౨౩ వారముల క్రిందట కొందరు డాకూలు గ్రామము ప్రవేశించి యొక కోమటి ఇంటికిపోయి కిరసనునూనె, అముదము కావలెను ఖరీదట్లు?, అనివిచారించిరి కోమటియింది దొంగలయి యుండవచ్చునని వాకిలి కట్టి ఆత్మసంరక్షణమునకు సంసిద్ధుడయ్యెను అంతలో దొంగలు కరుణారహితముగా కొట్టుటకు మొదలుపెట్టిరి, బంగారము సొత్తు ఎచ్చటిదాచినావు చూపింపుమని చాలా చిప్పలు పెట్టిరి ఇంతలో కోమటిపెండ్లాము ఏడ్వగా జారుకొని బయట పడినది అదిజూచి దొంగలు గ్రామమువారువచ్చి యేమిప్రమాదము కలిగింతురోయని కత్తులు పాకులను ప్రేల్చుచుబయటకువచ్చి పలాయితులైరి పోలీసువారికి తెలుపగా వచ్చుటకువచ్చి మెండైన శ్రద్ధను చూపించుచు దొంగ లెట్టివారుగా నుందురోయని పరిశోధనలు చేయుచున్నారు.

రథోత్సవములో మతకలహము

శంకరంపేట విశేషములు

శంకరంపేట, ౨౪ ఖుర్దాద్ ౧౩౪౩—
[ఒక విలేఖరి]

గృహ, జనసంఖ్య

ఈ గ్రామము అందోలు తాలూకాలో నున్నది పాపన్నపేట సంస్థానమునకు సంబంధించినది. కీ శే. సర్ దేశాయి శంకరమ్మరాణి బాగా విఖ్యాతిచెందిరాలి నామాంకితముగ నీపేట స్థాపితమైనట్లు తెలియును గ్రామమునకు పశ్చిమప్రాంతమున కొండపై బలిష్ఠమగుదుర్గముగలదు ఇది మహారు రెండువందల సంవత్సరముల క్రితము నిర్మితమైనను చెక్కుచెదరక యున్నది పూర్వము యోధాగ్రగణ్యుల కాలవాలమగు నీదుర్గము నిండా శ్వత్థ అంత్రిణ్యాది భూరుహశ్రేణుల నెలవై యున్నది దుర్గము నలుగెలంకులనున్న ప్రాకారము శిథిలమైపోయినది, గ్రామమునకు దక్షిణపశ్చిమ పార్శ్వమునందు కొండవరుసలచే బరివేష్టితమై ప్రాగ్గిరి తటాకము ప్రకృతిరామణీయకత గోచరింపగలదు గృహసంఖ్య ౮౦౦ జనసంఖ్య ౩ వేలను మించియున్నది. ఇచట ప్రభుత్వపక్షమున పాఠశాలగలదు ౪ గురు ఉపాధ్యాయులు ౧౫౦ మందికి మించిన బాలురతో పని జరుగుచున్నది

హిందూ బాలికా పాఠశాల

చినుబపమ్మ యను ఉపాధ్యాయిని కలదు. మూడు సంవత్సరముల నుండి ౫ రూ॥ వంతున అంజుమన్ తరఖ్ఖీవారు సహాయ మొసర్చియుండిరి కాని గ్రామపు మహమ్మదీయులు పుస్తనిస్వావ్య కావలయునని అసూయతచే ఆసహాయమును మహమ్మదీయ బాలికా పాఠశాలకేర్పరచినారు విద్యాశాఖనుండి హిందూ బాలికా పాఠశాలకు ఐదు (౫) రూ॥ సహాయము లభించుచున్నది కాని (౫) రూ॥ సహాయమున పనిజరుగుట కష్టము ప్రభుత్వమువారైన మరికొంత హెచ్చించి బాలికా పాఠశాలను నిలుపుట యత్యావశ్యకము లేనిచో అంతరించును.

హిందూ మహమ్మదీయ కలహము

ఇచట నెలదినముల క్రిందట స్థానిక శ్రీరామమందిరమున శ్రీరామ నవరాత్రులలో రథోత్సవము జరిగినది, స్థానపు తహశీల్ దారు ఆజ్ఞ నొసగియున్నారు దాని ప్రతిముంశిజంపాహెబ్ పోలీసు సేవను అల్లామద్గమున కొసగిరి అర్చకులు ఆజ్ఞయున్నదని విశ్వసితో రథమును లాగుటకు యత్నించిరట అంత కొందఱు మహమ్మదీయులు ప్రవేశించి యచట నున్నవారిని ఖడ్గములతో లాఠీలతో ప్రహరించిరి అందర్చుకుదగు భీమాచార్యులకును భోగయ్యగారి క్రిష్టయ్య యను వారికిని మఱియొక ఘూర్మునికి గాయములు గల్గినవి ముఖ్యముగా క్రిష్టయ్యగారికి శిరమునగల్గిన గాయ మతిభయంకరమైనది వీరు ముగ్గురు వైద్యాలయము (జోగిపేట) లో చికిత్స నొందుచున్నారు మహమ్మదీయ నిందితులు రిమాండ్ లో జైలునందున్నారు వ్యవహార పరిణామము న్యాయస్థానమందేమి జరుగునో చూడవలయును.

మేరె నారాయణ-అబ్దుల్ ఖాదర్ అగుట

౨౧ ఖుర్దాదు బుధవారము స్వబుద్ధితో దర్గినారాయణ యను ౨౫ సంవత్సరముల ప్రాయముగలవాడు మహమ్మదీయ మతస్వీకార మొనర్చెను ఇతనికి ఆలును ముగ్గురు పిల్లలును కలరు

గ్రంథాల యావశ్యకత

ఇచట ౬ బ్రాహ్మణగృహములు, ౫౦ కిమించిన వైశ్యగృహములు, సిరివరు, శ్రీమంతులు గలరు. బ్ర శ్రీ అనంతరామశాస్త్రిగారు బ్ర శ్రీ విఠల్ శాస్త్రిగారు మున్నగు పండితులకునికిపట్టు శ్రీ వేంకటరామేశ్వర సిద్ధాంతిగలరు. ఖిలకంటిరామన్నయను అష్టావధానియు గలరు వీరందరు విద్యార్థులుండి యొక పఠనమందిరమునైన నెలకొల్పుటకు పూనుకొనరైరి పరమేశ్వరుడు వీరికి పఠనమందిర స్థాపనకు సద్బుద్ధి కలిగించు గాక

ప్రాథమిక పాఠశాలోత్సవము

సింగరేణి (కారేపల్లి) ౘ ౨౦-౫-౪౩ సాలున యీ గ్రామపు ప్రాథమిక పాఠశాలయొక్క తృతీయ సమావేశము వర్తకులగు మ రా. శ్రీ. వ ర్సరామనాథరావుగారి యాధిపత్యమున జరుపబడినది. ఉదయము ౭ ఘంటలకు విద్యార్థులయందు ఖేలనము పోటీలు జరిగి ఖేలలకు సాయంకాలము బహుమానములు యివ్వబడినవి సాయంత్రము ౫ ఘంటలకు పాఠశాలావరణమందు బహిరంగసభ జరిగినది. ప్రధానోపాధ్యాయులగు మౌల్వీ మహబూబలీసాహెబ్ గారు ఉర్దూ భాషయందు సాంవత్సరిక యుపాధ్యాయులు విద్యనుగురించి, వరుసగా తెలుగు ఉర్దూభాషలయం దుపన్యసించిరి శ్రీయుత ఆ లోకనాథ శర్మగారు విద్యనుగురించి మాట్లాడినపిమ్మట అధ్యక్షులవారు గ్రామాధికారులను పాఠశాలను నిలిపి వృద్ధిచేయుటకు అతివినయముగా ప్రార్థించుచు దీర్ఘముగా నుపన్యసించిరి. స్కూలుమాష్టరులగు శ్రీయుత నారాయణరావు మోనార్కరుగారు ఉభయ భాషలయందును చక్కగా నాలుగు చిలుకపలుకులు పలికిరి భారత యువజన సంఘమువారును తదితర ఉదారహృదయులును యొసగిన పుస్తకములు దాయమును అధ్యక్షులవారు తమ పవిత్రహస్తములతో బాలుర కొసంగుచు దాతలను బహుచక్కగా కీర్తించుచు విమర్శించిరి. అధ్యక్షులవారి ఉపన్యాసములో యీపట్టు సభికులను బహుఆనందపరిచినది. సభ సరియయిన కట్టుబాట్లతో జరుపనప్పటికి అధ్యక్షు లెంతయు వందనీయులు వీదబాలుర సహాయార్థము చందాపట్టిక తయ్యారు కాగానే బాలురకును, సభికులకును మిఠాయి తాంబూలము లొసంగుటతో సభ ముగిసెను,

పెనుగాలి

[ఒక విలేఖరి]

గోకినేపల్లి, ౨౫-౩-౪౩ —

ౘ ౨౪-౪-౪౩ న అమోఘమైన వాయుప్రమాదము చేతనన దాలయమునగల టీ రేకులకు కొంతనష్టము వాటిల్లుటచే బాగుచేయుటకు ఈదిగువ నుదహరింపబడిన ప్రకారం చందానిచ్చిరి

వివరము

౦-౮-౦	రివిన్యూ ఇన్‌స్పెక్టరు గారు
౦-౫-౦	యమ్ మల్లయ్యగారు
౦-౮-౦	సి హెచ్, భద్రయ్యగారు
౦-౫-౦	యమ్ వెంకటరామయ్యగారు
౦-౮-౦	బి వెంకటప్పయ్యగారు
౨-౫-౦	మొత్తము

అశ్వద్ధనారాయణ వృక్షము

ౘ ౨౪-౪-౪౩ న తేదిన పెనుగాలి వీచుటచే నేలకొండపల్లి పూర్వమునుండి రోడ్డువెంబడివున్న పెద్దమహావృక్షము బావి చెట్టుసగము విరిగిపడి పోయినది.

పూజకు దేవళము లేదు

వరంగల్లు అవ్వల్ తాలూక్దారివద్ద ఆదిమాంధ్రుల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖకుడు)


పీసరవీరయ్య పంతులు మొదలగు ఆదిమాంధ్ర సోదరులు ౧౫ ఖుర్దాదు ౧౩౪౩ న పలివాడు వరంగలుజిల్లా అవ్వలుతాలుకుదారుగారి సన్నిధికి ఈ క్రిందివిధముగా దరఖాస్తు పంపుకొనినట్లు తెలియుచున్నది,—

కుమారపల్లి వీధిలో మాయిండ్లు దాదాపు ౫౦౦ ఉన్నవి, కాని మాకు పూజచేసికొనుటకు దేవాలయములేదు హిందువుల దేవాలయములున్నవికదా వాటిలో చేసికొందమనుకొన్నచో, పూజచేయుట కాదుకదా లోపలికి అడుగైనా పెట్టనీయరు. మేము చాల కష్టస్థితిలో నున్నాము కుమారపల్లి వీధి వెనుకతట్టున రామమందిరమను నొక దేవాలయము శిథిలావస్థలో నున్నది దీనిని ఉమూరె మజహబీ శాఖనుంచి మరమ్మతు చేయించి, పూజాపురస్కారములు జరుపుటకుగాను ఉమూరె మజహబీనుంచి జంగమయ్యను ఏర్పాటు చేయించినట్లయితే చాల అనుగ్రహము కాగలదు. హనుమంతుని పూజకొరకు పీసరవీరయ్య పంతులును ఏర్పరచినపక్షమున మేము రాత్రిందినములు సర్కారువారికి కృతజ్ఞతాబద్ధులమై యుండగలము ఫక్తు

పైవారే నకిలయొక దరఖాస్తు ఇట్లని తాలూకుదారుసాహెబుకు పంపుకొనియున్నారు

కుమారపల్లివైపు పూర్వకాలపు సమాధులున్నవి. వాటిని మహాము వరిసింహులు అనే కలాలు కుటుంబము తాలగొట్టి భూమి దున్నుచున్నాడు దున్నుచు ఆసమాధుల సంబంధమై నక చరాము అక్కడనున్న ఒక పాతబావిలో పడవేయుచున్నాడు తాలాబుషికములో ఫలానిఫలాని సమాధులున్నవి. కనుక సర్కారువారు అసలును పరిశీలించి పరిష్కారము చేయగలరు, లేనిపక్షమున మారియాయాలకు చాలా కష్టములు కలుగగలవు సర్కారువారి అభిప్రాయ ప్రకారము పని జరుపగలము,

కిర్లోస్కర్ పంపులు



ఇవి చిన్నవియు పెద్దవియు పలురకములు పలువురికోరికలకు తగినట్లు అనేకములు చేయబడి యున్నవి. నీరు ఇంటిలో ఉపయోగించుకొనుటకైనను, పొలములకు నీరు తోడుటకైనను, యంత్రాలయములలో ఉపయోగించుటకైనను పంపు కావలసినయెడల మావద్దనుండు వాటిలో సరిగా సరిపోవునదొకటి దొరకగలదు.

ఇండియాఅంతటను వేలకొలది
ఉపయోగింప బడుచున్నవి

బొమ్మల క్యాటలాగు వడుగుడు

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

కిర్లోస్కర్వాడి, (జిల్లా సతారా,)

స్వయం సహాయము ముఖ్యము

గ్రామస్థులకు వరంగల్లు సూబేదారుగారి ఉపదేశము

మంథెనలో జరిగిన వరంగల్లు సహకారసంఘ మహాసభ కు అధ్యక్షతవహించియుండిన అబ్దుల్ బాసిత్ ఖాన్ (సూబే దారు వరంగల్లు)గారు యిచ్చిన ఉపన్యాసమందలి కొన్ని ముఖ్యవిషయములు మ ఘ వ. నిజాంరాష్ట్రమునకు సంబంధించినవి క్రింద యొసగబడుచున్నవి

మంథెనలో జరిగిన సహకార మహాసభకు ఏర్పాటుజే సినవారు మొదట దానిని జిల్లామహాసభగా జరుపదలచి తర్వాత సూబాకంతటికిని మహాసభగా ఏర్పాటుచేసిరి ప్రస్తుత మహాసభ ఎవరి యాజమాన్యమున జరుగుచున్నదో ఆ సెంట్రలు బ్యాంకును అబ్దుల్ బాసిత్ ఖానుగారు ౧౩౩౫ వ ఫసలీలో స్థాపించియుండిరి అది మొదలుకొని ఆబ్యాంకు తన ముందుంచుకొనిన ఉద్దేశ్యములను సాధించుటకై శ్రమపడి యిపుడు సూబా మహాసభ నేర్పరుచజాలినంత స్థితికివచ్చినది. సహకారోద్యమమువలని లాభములనుగూర్చి విశేషించి ప్రబోధించవలసినకాలము పోయినది. పనిచురుకుగా చేయవలసినకాలము వచ్చినది

సహకారోద్యమము హైద్రాబాదులో ౨౦ సంవత్సరముల క్రిందట ప్రారంభింపబడెను అప్పటినుండియు దాని యభివృద్ధికి యెన్నియో ఆటంకములు సంభవించినవి సహకారోద్యమము యొక్క ప్రయోజనము ధనము చేకూర్చుటయను దురభిప్రాయ మొకటి వ్యాపించియున్నది నిజముగా దానిప్రయోజనము జనసామాన్యహృదయములో స్వయం సహాయ్యమును నాటునట్లు చేయుట ఆశేషలువ్యక్తులు తమ ఆత్మకార్యములకై ధనమును విశేషముగా అప్పుచేసి ఇపుడా అప్పు మొత్తములు ఎక్కువఅయినందున వాటిని తీర్చలేకున్నారు. అందువలన వారు అప్పులను ఎగవేయువలెనని కూడ వచ్చుచున్నది అప్పులు ఎగవేసినవారిపై సహకార సంఘములు తీవ్రమైన చర్యను గైకొనినవి ఇందువల్ల ఉద్యమమునకు చెడ్డపేరు రాకుండ తప్పిపోయినది అయినను దీనివలన సహకారోద్యమమువలన ప్రజలకు నిజమైన ప్రయోజనములేదను ఒక అభిప్రాయము వ్యాపించినది అదృష్టముకలన ఇపుడు సెంట్రల్ బ్యాంకులు ఎట్లో త్రోవకు వచ్చుచున్నవని మ ఘ వ నిజాం ప్రభుత్వమువారి సహకారశాఖా నివేదిక తెల్పుచున్నది వరంగల్లు సెంట్రల్ బ్యాంకు ఇపుడు మంచి స్థితిలో నేయున్నది సహకారోద్యమములో జాతిమతభేదములను పాటింపక అందరును సమానముగా పనిచేయవలసి యున్నది.

సహకారోద్యమము మొదటమొదలు అనధికార లక్షణములు గలదైయుండెను అధికారులతో సంబంధమువలన లాభమేమి గలదనికూడ అందరును శంకించుచుండిరి కాని యిప్పుడు ఈయుద్యమము మనరాష్ట్రమున పూర్తిగా ప్రభుత్వ శాఖయైనది. వాణిజ్య పారిశ్రామిక శాఖవారును, వ్యవసాయ శాఖవారును ఈ ఉద్యమమునకు చేదోడు వాదోడుగా నుండుటయే అందుకు గుర్తు. ఈ శాఖలన్నింటియొక్క పరమోద్దేశ్యము గ్రామజనులు సుఖముగాను సంపత్సమృద్ధులతోను జీవనము గడుపునట్లు చూచుటయే గ్రామజనులు అనవసరమైన ఖర్చులను మానివేసి కొద్దిపాటియైనను మిగిలించుకొనుటను నేర్చుకొనవలయును.

ఇప్పుడు రాష్ట్రములో అంతటను ౧౬ సెంట్రల్ బ్యాంకులుగలవు. వాటిలో జనులు ౨౬ లక్షల రూపాయలద్రవ్యమును దాచుకొనియున్నారు ఈస్థితి తృప్తికరమే

ఆఖరున మ ఘ. వ. నిజాం ప్రభువుగారికి కృతజ్ఞతా వందనములతో సభ ముగిసెను

(సభలోని తీర్మానములను వివరముగా మరియొకసంచికలో ప్రకటించగలము.

గో. ప. సం.

వరంగల్లు సహకార మహాసభ

వరంగల్లు మండల సహకారమహాసభ, ఖుర్దాదు ౨౯-౩౦ తారీఖులు గురు శుక్రవారములలో కరీంనగరు జిల్లాలోని మంథెనలో జరిగెను వివిధ ప్రదేశములనుండి ప్రతినిధులు ఆసేకులువచ్చియుండిరి ఈమహాసభకు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన అబ్దుల్ బాసద్ ఖాన్ (సూబేదార్, వరంగల్లు) గారికి తహసీల్దారుగారును, తదితరోద్యోగులును స్వాగతమిచ్చిరి మహాసభ ఉదయము ౯॥ గంటలకు పతాకవందనముతో ప్రారంభమయ్యెను. అబ్దుల్ బాసిత్ ఖానుగారు అధ్యక్షులుగా వరింపబడిరి అధ్యక్షుడు అధ్యక్షస్థానమలంకరించిన పిదప సహకారోద్యమమునుగూర్చి వివిధ భాషలలో ఉపన్యాసములీయబడెను. తర్వాత ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఉర్దూభాషలో తన స్వాగతోపన్యాసమును చదివెను తర్వాత అధ్యక్షుడు సహకారోద్యమ క్రమ వికాసమునుగూర్చి ముఖ్యముగా హైద్రాబాదుకు సంబంధించినంతవరకు ఉపన్యసించెను. అబ్దుల్ బాసిత్ ఖాన్ గారు తర్వాత వ్యవసాయ ప్రదర్శనమునకును పశువైద్య ప్రదర్శనమునకును ప్రారంభోత్సవము జరిపెను మరునాటి మహాసభా సమావేశమందు ౧౬ తీర్మానములు ఆమోదింపబడినవి. ఉద్యోగులకును మహాసభా ప్రతినిధులకును ఆటపాటలు జరిగినవి గెల్చినవారికిఅబ్దుల్ బాసిత్ ఖాన్ గారు బహుమతులిచ్చిరి. మహాసభా సమావేశముయొక్క తుదిరోజున వైద్యాధికారులు మలేరియానుగూర్చి యుక్తిదీప సహాయముతో ఉపన్యాసముచేసిరి మహాసభ ఇట్లు జయప్రదముగా ముగిసెను.

నాందేడులో క్రొత్త మసీదు

నాందేడులో క్రొత్తగాకట్టబడిన యొకమసీదుకు గులాం ఘౌస్ ఖాన్, అవ్వల్ తాలూక్దారుగారు, ముసల్మానులును తదితరులును ఆనేకులు వచ్చియుండగా వారియెదుట ప్రారంభోత్సవము జరిపిరి

భూమిశిస్తు మాఫీ

మహబూబ్ నగర్, రాయచూర్, నాగర కర్నూలుగారు భూమిశిస్తులో ఆరీకి రూపాయ ౧కి రెండణాల చొప్పునను, ఖరీను పంటకు రూపాయికి ఒకఅణాచొప్పునను మాఫీ యొసంగినారు.

సహకారబ్యాంకుకై దేవరకొండ ప్రజలప్రార్థన

నల్లగొండ జిల్లాలో దేవరకొండప్రజలు తమకు సహకారబ్యాంకు కావలయునని ప్రభుత్వమువారిని కోరినారు ప్రజలలోకొందరు జీతము బత్తెములేక గౌరవార్థము పనిచేయుటకు కిష్టపడుచున్నారు

గుల్బర్గా సహకారమహాసభ

కన్నడజిల్లాల సహకారమహాసభ రానున్న జానుమెలలో గుల్బర్గాజిల్లాలోని హడ్గిలలో జరుగగలదు ఆసమయమున మ ఘ వ నిజాంప్రభుత్వమువారి వ్యవసాయ శాఖవారు వ్యవసాయ సంబంధమగు ప్రదర్శనమున్ను వాణిజ్య పారిశ్రామిక శాఖవారు పరిశ్రమలసంబంధమగు ప్రదర్శనమును జరుపదలచియున్నారు ఈమహాసభ గతసంవత్సరమే జరుగవలసియుండెను. కాని దానికి అధ్యక్షులుగా ఆహ్వానింపబడియుండిన నవాబ్ సర్ అక్బర్ హైదర్ నవాజ్ జంగ్ బహదర్ గారు అప్పుడు లండనులోయుండుటచే మహాసభను యింతకాలము జరుగనీయకుండ ఆపియుంచవలసివచ్చెను

కాలువ యేర్పాటుకై తనిఖీ

నాందేడుజిల్లాలో నాందేడు వలలగాల రోడ్డునుకొన్నిరోజులక్రిందట నాందేడుజిల్లా యగ్జిక్యూటివు యింజనీరు చూచెను సంగ్వి గ్రామవాసులు తమసేద్యపు భూములపైకి కొండనీరంతయు ప్రవహించుటచే ఆభూములన్నియు చెడిపోవుచున్నవనియు అందువలన ఒకకాలువ త్రవ్వించినచో దీని నీరంతయు ఆకాలువగుండా ప్రవహించి పోగలదనియు మొఱపెట్టుటచే కాలువసౌకర్యమును ఏర్పరచుటకు ప్లాను వేసుకొనుటకై యగ్జిక్యూటివు యింజనీరుగారు వచ్చిచూచిరి.

—బులెటిన్

మోటారుపై పెద్దబండపడుట

ఖమ్మంమెట్ సమీపమున ఒకమోటారు కారు పోవుచుండ పెద్దబండ మోటారుపై బడెను డ్రైవరు వెంటనే మరణించెను

— బులెటిన్

అల్ల మహాప్రభు ప్రతిష్ఠ

[ఒక విలేఖరి]

ఈమందిరములు నాక చక్రవర్తి చట్టుబాడపై నిర్మింపబడిన పూర్వపురుషులలో ప్రసిద్ధికెక్కినవి ... లింగ స్వామికి, నొకటి అల్లమహాప్రభువుకు, నొకటి ... జనేయ మంటపమునకును స్థిరపరచబడినవి

ఈమారు నెలక్రిందట జనాబ్ అవ్వల్ తాలూకదార్ వరంగల్ గారకు మహారాజా బహద్దర్ శ్రీ ధర్మకరన్ గారితో పీసరివీరన్న పంతులుగారు కలిసి మాలమాదిగవారికి కావలసిన అనుకూలములు చెప్పుకొన్నతర్వాత, హనుమకొండ ప్రాంతపు మాలమాదిగులకు పూజవిషయము చాలారోజులనుంచి తగవులాడుచు కొన్నిపత్రికలలో మొరపెట్టుకున్నారు చెవిని బెట్టని విషయము జిల్లాఅధిపతిగారు తక్షణమే పోచమ్మని మాల పోచమ్మగుడిని పరీక్షించి చుట్టు బండ్లు బోవాలు ... టకు చెప్పిరి మరియు ఆచోట నేయున్న వీరభద్ర విగ్రహము వెనకో తప్పరించినవార్త విని తగిన యింతేజాము చెయించుమనిరి. అపిమ్మట చెంతనేయున్న ఆదిద్రావిడ స్కూలుకు వచ్చి లోపల ప్రవేశించి పంతులుగారితో యావత్తు విషయములు కనుగొని, యిద్దరు మాల చిన్నపిల్లలను చేరదీసి చెంపనిముద్దిడి, బైటకువచ్చి ఫిర్కిమ్ ఆసఫియాను చూచి సంతసించిరి.

పిమ్మట జీర్ణమందిరోద్ధారణ, శ్మశానభూముల విషయము పీసరివీరన్న పంతులుగారు మొరబెట్టుకొనగా, వద్దాయని దగ్గరయున్న రావణునిగుళ్లకు విజయముచేసిరి గుళ్లకు వచ్చువారికి అడ్డముగాయున్న కోడలు పడవేచి లైను చక్కపరచుటకు లోకల్ ఫండ్ వారికి తక్షణమే చెప్పిరి ఈగుళ్లలో నొక దిక్కు మాలినవాడు మరణించుచుండగా మన్నెల విజయప్వారా బాలభటులు దహనసంస్కారము చేయుటను వారవిని సంతోషపడినారు పంతులుగారున్ను యింకా కొంతమంది యుకలని అనుకూలములు కావలయునని కొన్నిదరఖాస్తులిచ్చినారు మందిరములు శుద్దిసంస్కారములు చేసినారు సున్నములు వేసినారు. రంగులువేసినారు గుళ్ల తోరణములతో అలంకరించినారు. వారమురోజులు పప్పుఫలహారములు ధూపదీపములు, భజనలు, మంగళహారతులు జరిగెను

ప్రారంభోత్సవమునాడు గ్రామ గ్రామ పెద్దలు, కులనాయకులు, శివభక్తులు, పూజారులు, జంగమయ్యలు దాసరయ్యలు మాలమాదిగ భక్తులు, భజనమండలులు, తాళమేళ వాద్యములతో ఓంకార శబ్దములతో శంఖునాదములతో గంటలు మ్రోగుచుండగా, అల్లమహా ప్రభువుగారు నైవేద్యము ఆరగించిరి.

తెల్లవారి హిందువులలో కొంతమంది ప్రముఖులతో గూడ శ్రీమాన్ శేషాద్రిరమణ కవులున్ను, (శతావధానులు) ఆకంచ వెంకటరావుగారు రూపు వరద రాజులుగారు మొదలగు ప్రముఖులు మందిరమునకు ప్రవేశించిరి అప్పుడు ప్రహ్లాద భజనమండలి చోకామేళ భజనమండలివారు యింకా కొంతమంది స్వకులాభిమానులు భజనలు చేయుచుండిరి వీరు పంతులుగారిని చేరబిలవగా శ్రీఆకథాతుల వారికి ఇద్విషయము సవిస్తరముగా విన్నవించి, లోపలప్రవేశించి ప్రతిష్ఠజేయించిన రాయిని పరీక్షించి ఒప్పుకొనిరి అల్లమహా ప్రభువువిషయము ప్రబల నిదర్శనములుగల నొక సద్గ్రంథము ఉన్నది పంతులుగారికి యిస్తామన్నారు.

మరియు మాలపోచమ్మ వద్దయున్న శిలాశాసనములు చూచిరి ఈమందిరము అధిపత్యమున నొక గొప్ప కోనేరు యున్నట్లు ఈచోటు పెద్దమనుష్యులతో తెలిసికన్నారు కోనేరు త్రవ్వించుటకు మాలవారు ప్రయత్నించుచున్నారు దీనికి శ్రీ పీసరివీరన్న పంతులుగారు సంస్థాపకులుగాను, శ్రీబొల్లెద్దుల వీరయ్యగారు మేనేజరుగాను నుంచునట్లు అనేకులు ప్రజలు ఒప్పుకొన్నారు సద్గుణ కొనసాగించుటకు ప్రబల ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ హనుమకొండయందు మన్నెలవిజయధ్వజము యాజమాన్యమున మన్నెలసులకట్టు సభ, అంబేద్కర్ సభ, సనాతన శివసంఘము, సనాతన వైష్ణవసంఘము, ప్రహ్లాదభజనమండలి, చోకామేళ భజనమండలి మన్నెల సాధుసంఘము ఇవి ఈమందిరోద్ధరణమునకు చేదోడువాదోడుగా పనులు నెరవేర్చుచున్నవి

నర్సాపుర ప్రాంతమున బందిపోటు దొంగల భయము

తహసిల్ ఖజానాకు అరబ్బులకావలా

నర్సాపురము లోను, చుట్టుప్రక్కల గ్రామములలోను బందిపోటుదొంగలు కొందరు గుంపులుగా ... కొంతకాలమునుండి తమక్రౌర్యములచే జనులను భయభ్రాంతులను చేయుచున్నట్లు బులెటిన్ వలన తెలియుచున్నది ... ములందు ఆనేకములకు షరాఫులలో బందిపోటుజరిగినవి, ... నాత్తు దొంగలపాలైనది యీమధ్యనే ఒకరోజు ... గల గుంపులలో నొకటినర్సాపూరుకు సుమారు ౧౨ మైళ్ళదూరమునవున్న కౌచనపల్లి గ్రామములో ఒకయింటిలో ప్రవేశించి

శించి యుంటివారని „చంపెదము, జాగ్రత” యనిభయపెట్టి చిక్కపదనము వంతయు యెత్తుకొని పారిపోయిరి తర్వాత యుద్దరు గ్రామస్తులను దగ్గరనున్న యొక కొండవద్దకుగొనిపోయి వారిని కఠినముగా కొట్టిరి యీదొంగలలో కొందరు మారు వేషముతో గ్రామములోచేరి ఎవరు ధనవంతులో ఎవరు కారో తెలిసికొని ఆవివరముల నన్నింటిని దొంగలనాయకులకు తెలియజేసెదరు, సర్ఫాపురమందు తహసీలుకార్యాలయమునుండి యీవిషయమై పైఅధికారులకు తెలియజేయబడగా తహసీల్ ఖజానాను కావలాకాయుటకు కొందరు అరబ్బులు పంపబడినారు

తల్లాడకు టప్పాఖానా

తల్లాడకు ౧ తేదీ ౧౩౫౩ ఫస్లి నుండి టప్పాఖానా ఖాయమైనట్లు తల్లాండ స్వాతంత్ర్య సమితి గ్రంథాలయము నుండి తెలియుచున్నది.

హత్యలు! ఉపద్రవములు

నాందేడు జిల్లాలో ముఖెడు పోలీసుఠాణాకు చెందిన కల్హాబాడిలో హనుమయ్య రామచంద్రునితో తగవులాడి అతనిని కత్తితో పలుతావుల పొడిచెను. రామచంద్రుడు గాయములవలన మరణించెను.

బీడు జిల్లాలో ఖార్పాట్ గ్రామములోను మురేమాను మోటరుకారును అలక్ష్యముగా అజాగ్రత్తగా నడుపుటచే ఒకరాతికి కొట్టుకొని నిమినాథు అనువతనిపై పోయెను. అతడు మరణించెను

నల్లగొండజిల్లా మిరియాలగూడ పోలీసు ఠాణాకుచేరిన రెడ్డిగ్రామములో రాజమ్మ తన ఆరునెలల పసిబిడ్డతోగూడ బావిలోపడి మరణించెను.

నల్గొండజిల్లాలో మరియొక గ్రామములో ఒకడుతన భార్యకడుపులో తన్నుటచే ఆమెచచ్చెను

నిజామాబాదు జిల్లాలో కామారెడ్డిపోలీసు ఠాణాకు చేరిన సదాశివ నగరులో ఉరిపెట్టుకొని ప్రాణము వదలెను

నాందేడు జిల్లాలో ఉమ్రిపోలీసు ఠాణాకుచేరినమార్ జాగీరులో ఎవరో కొందరు బాసన్న చెవు లనుండి రూ ౫౨ ల విలువగల చెవిపోగులను తీసికొని అతని గొంతుతో కట్టివేసిచంపిరి

మెదకులో కిష్టయ్య తనకుంపుడుకత్తెయగు పోచిని కత్తితో పొడిచిచంపి తాను ఉరిబోసికొని మరణించెను,

నాందేడు జిల్లాలో దెగ్లూరు గ్రామములో ముస్తాజీ తనసోదరియగు జారమ్మను కొట్టి గాయపరచెను ఆగాయములవలన ఆమెమరణించెను

వీటినన్నింటిని పోలీసువారు పరిశోధించుచున్నారు.

—బులెటిన్

విషాదము.

28-7-43 గురువారము ఉదయము ౯ గంటలకు, నల్లగొండమాస్వకీయువిలేఖకుడును సంస్కారప్రియులును దేశాభిమానులును వైదికధర్మప్రచారకమండలిస్థాపకుడును సమాజమంత్రియునగు శ్రీనాగోజీగారు కాలధర్మమొందిరని తెలుపుటకుచింతిల్లుచున్నాము

స్థానిక వార్తలు

కన్యాగురుకుల వార్షికోత్సవము

బేగంపేటలోని కన్యాగురుకుల వార్షికోత్సవము ౧౫, ౧౬-౧౭ మే ౧౯౪౩ వ సంవ॥ తేదీలయందు సుల్తానుబజారులోని దేవిదీనబాగులో జరుపబడును అందు శ్రీమాన్ శరత్ రానందస్వామిగారు పండిత రామచంద్రజీ దహీలవీగారు మున్నగు మహాశయులు ఉపన్యసించెదరు.

కన్యా గురుకుల బ్రహ్మచారులయొక్క ఉపన్యాసములున్ను ప్రార్థన భజనయున్ను వ్యాయామమున్ను జరుగును, ౧౭ మే ౧౯౪౩ తేది శుక్రవారము ఉదయము ౭ గంటలకు హుసేనుసాగరు చెరువులో సేతునుండి కట్టవరకు ౧౦-౧౨ సంవత్సరముల బాలికలు ఈదుదురు

తారాదేవి
అధ్యక్షురాలు

బిచ్చమెత్తె వృత్తి నిరుత్సాహపరచుట యెట్లు?

ప్రభుత్వమువారి ఆలోచనలు

ఈమధ్య జనపరిగణన (మర్దుంషుమారి) నివేదికవలన మనరాష్ట్రమందు, ముఖ్యముగా హైద్రాబాదు నగరమందు బిచ్చమెత్తుకొని అదియే ఆధారముగా నుంచుకొని జీవించువారిసంఖ్య అధికమైనట్లు తెలియుటచే ప్రభుత్వమువారు బిచ్చమెత్తుట ఒకవృత్తిగా నుండకుండునట్లు నిరుత్సాహ పరచుటకు మార్గమెట్లు అని ఆలోచించుచున్నారనియు తెలియుచున్నది ప్రభుత్వాధికారులు కొందరును ప్రజలనుండికొందరును కలిసిన ఒకకమిటీని ప్రభుత్వమువారు నియామకముచేసిరనియు, వీరు అనుకున్న ఫలము తప్పక కల్గునట్టి ఒక పద్ధతిని బిచ్చపువృత్తిని లేకుండచేయుటకు సూచించవలసి యున్నదని తనకు తెలిసినట్లు బులెటినుపత్రిక వ్రాయుచున్నది

కూలిన గోడక్రింద పడిచచ్చుట

తేది ౨౫ వ తేదినాడు ఉదయం ౧౧ గంటలకు చంద్రయ్యఅను ౩౫ ఏండ్ల కూలివాడు ఒకగోడకూలి వానిమీదబడుటచే ప్రాణాంతకములైన గాయములు తగిలి మరణించెను ఇతడు యిప్పుడు మారేడ్పల్లిలో రోడ్డను విశాలము చేయుటకై యిండ్లను పడగొట్టేందు విధానముక్రింద ఒక యింటిగోడను కదలించుచుండగా అది అతనిపైకూలెను అతని అరుపువిని సమీపములోనుండిన కూలీలువచ్చి మట్టిని, రాళ్లనుఎత్తివేయునప్పటికి చంద్రయ్య శరీరమంతయు రక్తసిక్తమై కన్పించెను. ఈవార్త వజీర్ అలీ. కంట్రాక్టరుకు తెలియగానే ఆయనఅతనిని [illegible] ఆసుపత్రికి పంపివేసెను బోయినపల్లి పోలీసులు తర్వాతవచ్చి పంచనామాచేసి శవమును బంధువులకు అప్పగించిరి చంద్రయ్య ఇంతకు ఒకనెల క్రిందనే తన స్వగ్రామములో భార్యను, బిడ్డలను వదలిపెట్టి పనికొరకై సికింద్రాబాదుకువచ్చి పని సంపాదించుకొనెనట

—బులెటిన్

సుబేదక్కన్ పత్రికపై ఫౌజ్దారీ అభియోగము

దక్కన్‌న్యూసుసర్వీసుమాననష్టపుదావా తెచ్చుట

విద్యాశాఖనాజంగారి యుద్యోగసంబంధము

ఇదివరలో పైరవిచేయని కారణమున కొట్టివేయబడిన మాననష్టముకేసు ౨ తేదినాడు మరలమీర్ ముస్తఫాఅలీసాహెబ్ రెండవనాజంగారికచ్చేరివిచారణ ప్రారంభమయ్యెను కథయేమనగా దక్కన్ న్యూసుసర్వీసువారు వార్తలను హైద్రాబాదులోని కొన్ని పత్రికలకు పంపువ్యాపారము చేయుచుండును మీర్, రహబర్, నస్సూర్ పత్రికాధిపతులకు పంపుచుందురు నేరస్థుల [ముల్జిములు] అయిన అహమద్ఆరిఫ్ [illegible] (౨) అయిన అలీఅక్తర్ఫుస్న తమ „సుబేదక్కన్”, పత్రికలో దక్కన్‌న్యూసువారు సంపాదించిన వార్తను [illegible] వాటి పత్రికలో ప్రకటించినారు

వార్తలో విద్యాశాఖాధికారియుద్యోగపరిసమాప్తివిషయములో సీనియర్ విద్యాశాఖాధికారుల పక్షమున దరఖాస్తులు పంపబడుటను ప్రకటించుచు తమ సంపాదకీయములో దక్కన్‌న్యూసు సర్వీసువారు తమ అభిమానులపక్షమై ప్రచారము చేయుచున్నారనియు ఎన్నడో అయిదేండ్లనాడు పైశాఖనుండి జారీ అయిన హుకుమును బయటికిలాగి తమవద్ద కాపున్నను దానిని ప్రకటించుచున్నారనియు నింకను నేమేమో రెండుమాటలు తమపత్రికయగు సుబేదక్కన్‌లో సంపాదకీయములు వ్రాసి తమకీర్తికి భంగము కలిగించినారనియు నేరారోపణ చేసియున్నారు నేరస్థులనుగా యిద్దరి సంపాదకులనేకాక పత్రికా మేనేజర్, పత్రికా ముద్రాపకులను గూడ చేర్చియున్నారు న్యాయాధికారులు ముస్తగీసు యొక్క వాజ్మూలము గైకొనిరి. అందలి ముఖ్యాంశము లేమనగా సుబేదక్కన్‌వారి క్రిందివ్రాతలవ్రాసి న్యూసుసర్వీసు కీర్తికి భంగము కలిగించినారు,

౧. దక్కన్‌న్యూసువార్తలు గప్పాలబాబతువి.
౨. అనేకప్రచారకశాఖ. [Propaganda agency]
౩ దానిదృష్టి ప్రత్యేక సమస్యలను ప్రతికూలముగా విషయమును గ్రహించుటలో నుండును.
౪ అదెప్పుడును పక్షపాతపు ప్రచారము ప్రతికూల ప్రచారము చేయును.
౫. దానిలో పనిచేయు సామర్థ్యములేదు.
౬. అది ఇతరులచేతి తోలుబొమ్మయైయున్నది

ఈవిధముగా యీసంపాదకీయములలో మొదటినుండి తుదివరకు తనకీర్తికి భంగమును తమ వ్యవహారములలో నష్టమును కలిగించినవ్రాతలు వ్రాయబడుట వలన సుబేదక్కన్ వారికి న్యాయబద్ధమైనశిక్షను గావింపవలెనని దక్కన్ న్యూసువారి వాజ్మూలమైయున్నది

దొంగముల్కీ సనదు

ఇంకొక మొకద్దమా

ఒకసందర్భములో ముల్కీకానివానికి ముల్కీయనిదొంగ సదాఖతునామా (ఒప్పుదల పత్రము) యిచ్చినందులకు అభియోగము తేబడినది. దానిపేషీ ౧౪ తేదిన ఫౌజ్దారీ బల్దాలో ఏర్పాటు చేయబడినది. ఖాజాఅలీ తాలూక్దారుగారు తమ వాజ్మూలమిచ్చుటకై వెళ్ళినారు ఫౌజ్దారీ బల్దా కచ్చేరిలో హాజరుకావలెనని అజ్ఞయైనది అట్లుగాక తమ వాజ్మూలమును తమయింటిలో నియ్యదలచిన వెంటనే కమిషనుకగు ఉత్తర్వులను పంపుట కాజ్ఞాపించినారు

జాగీరు పోలీసులు

జిల్లా పోలీసుశాఖ క్రిందికి రానుండుట

తేది ౩ వ తేది నాడు జాగీర్దార్ల ప్రతినిధులును జిల్లా పోలీసు అధికారులును సభచేసి జాగీరుపోలీసులను జిల్లాపోలీసుశాఖయొక్క అధికారముక్రిందికి తెచ్చుటకు తీర్మానించిరి. నవాబ్‌బహద్దరు యస్ అరావముదయ్యంగారు గద్వాలసంస్థానముతరపున సభకు హాజరైరి, పైసూచనను గద్వాల సంస్థానమువిషయమున అన్వయింపజేయకుండుటకు అంగీకరింపబడెను.

—బులెటిన్

గ్రామ వైద్యశాలలు

ప్రభుత్వమువారు క్రమముగా పదేసి గ్రామములకు ఒక వైద్యశాలచొప్పున నైనను ఏర్పాటు చేయదలచి ప్రస్తుతము ౨౦ మంది వైద్యులను నియమించుటకు అంగీకారము నిచ్చినారు, కొందరు అప్పుడే ఏర్పరుచబడినారు, అంతకాలము వరకును ఉన్న అసుపత్రులవలన జిల్లాలో నా గ్రామములకు వైద్యసౌకర్యములు లభించకపోవుటచే ఈపద్ధతి ఏర్పరుచబడినది

—బులెటిన్

శ్రీమతి మాలతీబాయిగారు

శ్రీయుత రామచంద్రనాయకు ఎమ్. ఏ. కారట్లాగారు

పురపాలకసంఘము ఎన్నికలు

మన నగరమునందు ఎన్నికల సంరంభము మొదలైనది. వోటర్ల పట్టికలు తయారై లభించుచున్నవి. పురపాలక సంఘముయొక్క ఉర్దూ ప్రతులు ధారాళముగా అమ్మబడుచున్నవి.

నగరము మొత్తము ౧౬ వార్డులుగా విభజింపబడినది. ఒక్కొక్క వార్డునకు ఒక్కొక్క సభాసదుడు ఎన్నుకొనబడవలసి యున్నాడు. ఎన్నికలు ఒకానొక మాసము నెలలో జరుగును. ఇంకను కొంతకాలమున్నది. కాని, ఎన్నికలకు నిలువువారు ఇప్పటినుంచియే ప్రయత్నించుట అవసరము.

హైదరాబాదు నగరమునందు తెలుగువారు (ఆంధ్రులు) విశేషముగాగలరు. అటువంటప్పుడేమి? ఈనగరము ఆంధ్రులదేయని చెప్పవలెను. ఆంధ్రులు కాని వారిప్పటివారు కొలది బయటినుండివచ్చి నివసించినవారన్నమాట. వోటర్లలో చాలమంది ఆంధ్రులుందురనుట నిస్సంశయము. కాని పైనచెప్పబడిన ౧౬ వార్డులలో ఆంధ్రులగు అభ్యర్థులు (ఒక్క కృష్ణస్వామి ముదిరాజుగారు తప్ప) కానవచ్చుటయేలేదు. ప్రతివార్డునకు ఒక ఆంధ్ర అభ్యర్థి యుండదగినంత ప్రాముఖ్యత ఆంధ్రులకున్నది. కాని అట్లు నిలుచుటకు వీరు పూనుకొనుటలేదు. ప్రతిష్ఠతోను సమర్థులగు ఆంధ్రులు కలరు. ఆంధ్ర న్యాయవాదులలో శ్రీయుతులు (౧) వెంకటచలము బి ఏ, (౨) యం లక్ష్మీనరసయ్య (౩) మందుముల రామచంద్రరావు (౪) బూర్గుల రామకృష్ణారావు బి ఏ ఎల్ ఎల్ బి (౫) సురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ ఎల్ (౬) కొండా వెంకటరంగారెడ్డిగారు (౭) కైలాస ... రెడ్డిగారు [౮] దామోదరరెడ్డి బారిస్టరు [౯] ... పాలరెడ్డి బారిస్టరు [౧౦] పి. యన్. శర్మ బి ఏ ఎల్ ఎల్ బి మున్నగువారు ఎందరో కలరు. శ్రీయుత యం. నరసింగరావుగారివంటి సమర్థుడగు పత్రికాధిపతులు కలరు. „రహబరిదక్కన్," „మషూర్," „హమ్‌కార్" మున్నగు పత్రికా సంపాదకులు అభ్యర్థులుగా నిలిచియున్నారు. అట్టిచో శ్రీయుత నరసింగరావుగారు ఏలయభ్యర్థిగా నిలువగూడదు? రయ్యతు పత్రిక సంపాదకులై వీరు చూపుచున్న వివేచనాశక్తి సామర్థ్యములు దేశవాసులందరెరుగుదురు. వైద్యవృత్తియందున్నవారు కూడ ఎందరోయున్నారు. వీరెందరు ఈసమయము ఉత్సాహులుగా నుండుటకు కారణము తెలియదు. సమయము దాటిపోలేదు. ఇకనైనను ఆంధ్రయోధులు ... ముందంజవేయుట చాల ఉచితము. కొలది ... అవకాశము కన్నగి ... ఆంధ్రులడగు ... మునిసిపాలిటియందు సగము సీట్లయినను ఆక్రమించ ... ఆంధ్రులు ఆశాహీనులైయున్నారు? ఆంధ్ర యోధులందు ... ఏమైన ఒనులపడునా?

యథార్థమేమనగా, ... పాలక సంఘపు ఎన్నికలందు ఉత్సాహము లేదు చూపనివారు రేపు శాసననిర్మాణ సభయందు ఎన్నికలలో ఎటి లక్షణశీలము చూపగలరు? నేను ... నకపడువారు రేపు మరింత వెనుకపడుదురు! ... ఘన మన ప్రభుత్వమువారు శాసనసభను త్వరలో విశాలపరచదలచినట్లు విన్నటి పత్రికలలో వచ్చినది. అందు సత్యమెంతయున్నదో కాని, కొంకినదానిలోనైన కొంతలాభము పొందవలయునని నేను ప్రోత్సహించుచున్నాను.

ఒక వకీలు.

రాయచూరు వర్తకులు యిండ్లకుపోవుట

రాయచూరులో మార్కెటు చట్టమును వెంటనే అమలుపరచుటచే తమకు కష్టములు కలుగుచున్నది. కాబట్టి దానిని కొంతకాలమువరకు అమలుపరచకుండునట్లు చేయవలసినదని రాయచూరు వర్తకుల తరఫున కొందరు రాయబారులు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదర్ గారికి విన్నవించియుండిన సంగతి పాఠకులకు తెలిసినదే. ఈ విన్నపమునకు జవాబేమియు రానందున ఆరాయబారులు మరల వాణిజ్య పారిశ్రామిక శాఖాధికారులకు మొఱపెట్టుకొనిరి. ప్రస్తుతము ఒక మార్కెటింగు ఆఫీసరును పంపి రాయచూరులో పరిస్థితులను కనుగొనవలసినదని ఏర్పాటు చేయుటయే తప్ప అంతకంటె మరేమియు చేయ వీలులేదని సదరు శాఖ యొక్క అధ్యక్షుడును కార్యదర్శియునగు నవాబ్ రాయవ్ జంగ్ బహదరుగారు చెప్పిరట. సాధ్యమైనంతవరకు వర్తకుల కష్టములు తీర్పబడననియు చెప్పిరి. మార్కెటింగు ఆఫీసరు. అహమ్మద్ మొహియుద్దీనుగారు రాయచూరుకుపోయి తాలూకాదారు మొదలగు అధికారులతోను స్థానిక వర్తకులతోను సంభాషించెదరు. ... వచ్చియుండిన రాయచూరు వర్తకులు తిరుగి ... రాయచూరుకు వెళ్లియుండిరి.

మత్తైదరుని హత్య

నల్గురికి యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష

రామేశ్వరరావు మత్తైదారుగారిని హత్య చేసిన నేరమును విచారించి మెదక్ సెషన్సు జడ్జి (గారు) అగు ... వెంకటరామారెడ్డిగారు నల్గురికి యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్షను విధించినారు.

నేరము యొక్క వివరము లిట్లు తెలియుచున్నవి.

రామేశ్వరరావు దేవరకొండ తాలూకా ... సంబంధించిన మత్తైదారు. ఈయనకును మరియొక మత్తైదారు అగు జానకిరామారావు (మొదటియాయనకు బంధువు), వీరిమధ్య విరోధము కలదు. ఇట్లుండ ఇప్పటికి సుమారు ౩ నెలల క్రిందట ఒకనాటి రాత్రి రామేశ్వరరావు హైదరాబాదుకు పోవుచున్నట్లు తెలిసి జానకిరామారావు ఆయనను మార్గమధ్యమున నే కత్తులతో పొడిచి చంపుటకై నల్గురికి చెప్పి పంపెను. వారట్లే చేసిరి. ... దేవరకొండకు తెలియగానే పోలీసులు పరిశోధన ప్రారంభించిరి. పరిశోధనలు పూర్తియైనపిమ్మట జానకిరామారావుతప్ప తక్కిన నలుగురు నేరస్థులను అరెస్టుచేయబడిరి. దేవరకొండ మేజిస్ట్రేటుగారు సాక్ష్యము గైకొని నేరస్థులను సెషన్సు విచారణకు పంపిరి. సెషన్సు జడ్జిగారు ... రోజులు విచారణచేసి తుదకిప్పుడు హైకోర్టువారు అంగీకరించవలసియున్న నేరస్థులను యావజ్జీవద్వీపాంతర వాసమునకు పంపివేయవలెననుటు తీర్పుచెప్పినారు.

సికింద్రాబాదులో అమితమగు ఎండ

మొన్న ౧౦ నాడు సికింద్రాబాదులో ౧౧౧ డిగ్రీల ఉష్ణముండెను. ౧౫ ఏండ్లలో యింత ఉష్ణముండుట అనుభవింపలేదని సికింద్రాబాదు కంటోన్మెంటువారు ప్రకటించిన మెటిరియలాజికలు రిపోర్టువలన తెలియుచున్నది.

బొలారం కోమటి వితంతువు కేసు

నేరస్థుడు ఇషాక్ నిరపరాధియని తలపెట్టబడుట

బొలారంలో బాలయ్య అను వర్తకుని కూతురు కమలమ్మను [వితంతువు] ఆమెతండ్రి ఆమెకొఱకై బొలారంరైల్వే స్టేషనువద్ద కనిపెట్టుకొని యున్నాడని చెప్పి మోసగించి స్టేషను వద్దకురప్పించి అక్కడనుండి ఆమెతోకూడ మహబూబునగరమునకు పారిపోయినాడను నేరము మోపబడి సికింద్రాబాదు రెండవ మేజిస్ట్రేటు కోర్టులో విచారణయందున్న మహమ్మద్ ఇషాకు అనువానిని మేజిస్ట్రేటుగారు నిర్దోషియని వదలిపెట్టుచు ఈ మొదలు లేదినాడు తీర్పుచెప్పినారు.

ఈకేసు సికింద్రాబాదులో గొప్పసంచలనము కలిగించినది. ఈకేసుయొక్క ప్రారంభ విషయమంతయు పాఠకులకు తెలిసినదే. ఇషాకుమీద నేరము మోపినవారు కమలమ్మ మైనరు పిల్ల యనియు ఆమెను మోసగించి నేరస్థుడు ఆమెను మహబూబు నగరమునకు ఎత్తుకొనిపోయి ముసల్మానమతములో కలుపుకొనుట నేరమనిరి. నేరస్థునిపక్షమున పిల్ల మైనరుకాదని వాదింపబడెను. అందువలన మొదట వయోనిర్ధారణకై కమలమ్మను ... అనుపత్రికి పంపిరి. అక్కడ వయస్సు ౧౮, ఎట్లయినను ౧౬ కి పైనదే యని నిర్ధారణ చేయబడెను. మేజిస్ట్రేటుగారు ఈ యభిప్రాయమును అంగీకరించియే నేరస్థుని విడుదలచేసినట్లు యిప్పుడొక వార్త తెలుపుచున్నది.



గోలకొండ పత్రిక

భావనామ సం॥ అధిక వైశాఖ శు॥౧

సోమవారము

సహకారోద్యమము యొక్క అపజయము

ఇపుడు తెలిసినవారిని యెవరిని అడిగినను సహకారోద్యమము మనరాష్ట్రములోనే గాక భారతదేశమందంతటను అపజయము గాంచినదనియే అభిప్రాయము నిచ్చుచున్నారు. అధికారులు, అనధికారులుకూడ అదేభయమును వెలిబుచ్చుచున్నారు. అయితే భేదమింతమాత్రమే. ఒకరు అపజయము నంగీకరించుచు ఇప్పుడిప్పుడే అనుకూలముండి లేచుచున్నందుకు సంతృప్తిని దెల్పుదురు మఱియొకరు తమ భయానుమానములను ఆశతో కప్పిపుచ్చరు.

వారమురోజులక్రిందట మంథనిలో జరిగిన కరీంనగరు సూబా సహకారసంఘ మహాసభకు అధ్యక్షత వహించిన అబ్దుల్ బాసిత్ ఖాన్, సూబేదార్ వరంగలుగారు తమ అధ్యక్షోపన్యాసములో మనరాష్ట్రమున సహకార కేంద్ర బ్యాంకులకు వసూలుకావలసిన బాకీలు యెక్కువగానున్నవని ఒకవంక చింతపడుచు మఱియొకవంక ఈమధ్య వెలువడిన సహకార శాఖా నివేదికవలన సెంట్రల్ బ్యాంకుస్థితి బాగుపడు సూచనలు కనిపించుచున్నవని కొంత సంతృప్తిని దెల్పిరి. అధికారులీ విధముగనే చెప్పవలసియుండును, ఏలనగా ఏ విధముచేతనైనను ప్రజలకు సహకారోద్యమమందు విశ్వాసము పూర్తిగా నశించకుండునట్లు చూడవలసిన విధి ప్రభుత్వమువారికి గలదు. ఉద్యమమునందు ఎక్కువ చేయిజేసికొని నడిపిన ప్రభుత్వమువారే సంపూర్ణముగ నిరాశను దెల్పినచో— ముఖ్యముగా ప్రజా జీవితమునందు చురుకుదనము, ఉత్సాహము నిద్రావస్థయందున్న మన రాష్ట్రములో— సహకారోద్యమము నశించవలసినదేగదా! "నశించిన నశించుగాక అను ఉపేక్షతో చూడదగినట్టిది కాదు సహకారోద్యమము" అను విషయము విద్యావంతులందరు ఒప్పుకొనునదే.

అయితే ప్రస్తుతము సహకారోద్యమ క్షేమాభివృద్ధులకొరకు ప్రతివారును ఆలోచించవలసినది సహకారముయొక్క అపజయమునకు కారణమేమి? దానిని పోగొట్టుట యెట్లు అనువిషయము. అపజయమును విచారపడుటకుగాని, ప్రస్తుత పరిస్థితులలో కలుగవలసినంత ఉత్సాహము కలుగలేదని సంతృప్తి వహించుటకుగాని ఇది సమయముగాదు. అపజయము— వచ్చినదానిని ఒప్పుకొనక తప్పదు. గ్రామములలో జనులయందు పట్టి షావుకార్లకంటె సహకార సంఘములవలన లాభ మెక్కువయేమి [illegible] లాభ మెక్కువ లేదను అభిప్రాయము వ్యాపించియున్నది. మొదట ఈ అభిప్రాయమును తొలగించు మార్గమును చూడవలసియున్నది.

అబ్దుల్ బాసిత్ ఖానుగారు చెప్పినమాట నిజము, ఎటువంటి అక్కరకైనను ఆసామియైనను తగిన ద్రవ్యములేనివారికి అప్పు ఇచ్చి తక్కువ వడ్డీతో ఋణము గాను సహకార సంఘములు ముఖ్యముగా ఏర్పడినవి అని జనులు ఎప్పుడు తలచుటకు మొదలుపెట్టినారో ఆనాడే సహకారోద్యమము క్షీణించుటకు త్రోవ ఏర్పరచబడిన ట్లైనది. జనులలో అటువంటి అభిప్రాయము ఏర్పడునట్లు సహకారోద్యమమును మొదట సహకార బ్యాంకుల రూపమునకే ప్రారంభించుట కొంతవరకు పొరపాటే. బ్యాంకులు స్థాపింపబడిన పిమ్మట కూడ అప్పు కావలసినవారికి ఏయక్కరకైనకావలసియున్నదో, ఆ అప్పు ద్రవ్యము గైకొన్నవానికి అది పెట్టుబడివలె తగినప్రతిఫలము నిచ్చునో లేదో— ఇటువంటి విషయముల నన్నిటిని ముందుగా విచారించి ఇవ్వబడు అప్పు మొత్తము ఏదైనను లాభకారియగు విషయమున ఉపయోగింపబడు పక్షముననే దప్ప అప్పు ఇవ్వరాదు. ఇపుడు సాధారణముగా గ్రామములలో సహకార సంఘములనుండి గైకొనబడు అప్పులన్నియు విశేషముగా లాభకారులుగాకపోవుటయేగాక ప్రతిఫలములేని దండుగలకు వినియోగింపబడుచుండి అగుటచేతను, గ్రామస్థుల పరిస్థితుల జూచి బాధకరమైన పెట్టుబడి విషయములో కూడ వారు అప్పుతీసికొన్న మొత్తములను సుభముగా చెల్లింపగల స్థితిలో లేకుండుటచేతను అప్పునిచ్చుటతో ప్రారంభముచేయబడిన విధానము అపజయము నొందుట ఇసుము ఆశ్చర్యముగాదు. ఇచ్చిన అప్పుమొత్తములను సహకారసంఘము కఠినముగా రాబట్టుకొనజూచునుగాని షావుకారు సాధారణముగా అప్పుతీసికొన్నవాని శక్తి మొదలగువానిని గమనించి, వసూలు చేసికొనవలసియుండును. కాబట్టి గ్రామవాసులు సహకారసంఘముకంటె షావుకారునందే విశ్వాస మెక్కువగా నుంచుట ఆశ్చర్యము కాదు.

వ్యవసాయమందు ఉత్పత్తి సహకారసంఘములను ఏర్పరచి, ఇంకను గృహపరిశ్రమల విషయమునను ఇట్లేచేసి గ్రామస్థుల ఆదాయము ఎక్కువగునట్లు మొదట చూడవలసి యున్నది. అప్పులుగైకొనుట మొదలగు వ్యాపారము జరిగినను ఇటువంటి లాభకరమైన పనుల విషయములోనే జరుగవలయును. ఏదోయొక లాభకరమైన పనిపేరుచెప్పి అప్పుదీసికొని ఆ మొత్తమును ఇతర కార్యములకు ఉపయోగించకుండునట్లు తనిఖీ చేయుటలో ఎక్కువశ్రద్ధ వహించవలసి యున్నది. ఈ సూచనలకు విరుద్ధముగా సహకారము సహకార ప్రధానముగా అప్పుల సంఘములలో మాత్రమే యుండునంతవరకు ఉద్యమమునకు మంచి భవిష్యత్తులేదని తీర్మానించవచ్చును.

ముగా చాలినంత జీవనము లభించువారెవరుగాని నీచమని తమకే తెలిసిన భిక్షాటనమునకు దిగరు. కాబట్టి ప్రభుత్వమువారు మొదట చేయవలసినపని యేమనగా తమరాష్ట్రమందు అందరికిని జీవనోపాయములగు వివిధవృత్తులు నెలకొల్పుచుండవలెను. ప్రతివానికిని ఆవృత్తులకు సంబంధించిన జ్ఞానము చౌకగా అందుబాటులో నుండునట్లు ఏర్పాట్లు గావించవలసియున్నది.

సంపాదకీయ వ్యాఖ్యలు


జాగీరు పోలీసులు

ఆలోచించి ఆలోచించి తుదకు జిల్లా పోలీసుశాఖవారు మనరాష్ట్రమందలి అన్ని జాగీర్లలోను పోలీసులపై అధికారమును జాగీర్దారులనుండి తామే స్వీకరించుటకు నిర్ణయించుకొనిరని ఒక అనధికారవార్త తెల్పుచున్నది. ఎవరిజాగీరులో వారికి పోలీసు అధికారముండు పద్ధతిని చిరకాలమునుండి యున్నదానిని యిప్పుడనవసరముగా తీసివేయుట కోరదగినదికాదు. అయితే ప్రస్తుతము, నిజము విచారించినచో, జాగీరుప్రజలకు తమతమ జాగీర్దారుల చేతులలో పోలీసు అధికారము లుండుట యిష్టములేదు. అంతగొప్ప అధికారమును జాగీర్దారులు ఇంతవరకును దుర్వ్యయము చేసిరనియే జాగీరుప్రజల అభిప్రాయము. జాగీర్దారులు తమ అధికారములను నిల్పుకొనగోరుచో తమ లాభమునేగాక తమ ప్రజలక్షేమమును కూడ దృష్టియందుంచుకొని ఆ అధికారముల నుపయోగించి యుండవలసినది. అపుడేమైనది? ప్రజలే 'మాకు మీయందు విశ్వాసములేదు. కేంద్ర ప్రభుత్వమువారి అధికారమునకు పోలీసులు లోబడియుండినగాని మాకు భయము తప్పిపోదు' అని అనుచుండుటచే జిల్లా పోలీసుశాఖవారి పక్షమునకు బలమెక్కువైనది.

బిచ్చపువృత్తి — శాసనము

మనరాష్ట్రములో బిచ్చమును జీవనముగా అవలంబించి కాలము గడుపువారిసంఖ్య చాల యెక్కువగా నున్నదని ఈమధ్య వెలువడిన జనపరిగణన నివేదికవలన దెలియుచున్నది. అదే ప్రధానవృత్తిగా జీవించువారిలో [illegible] మంది మగవారును [illegible] మంది స్త్రీలును గలరు. దీనిని ఉపవృత్తిగా అవలంబించువారి సంఖ్య— పురుషులు [illegible] మంది, స్త్రీలు [illegible] మంది. ఇపుడు సాధారణముగా ప్రతినాగరిక రాజ్యములోను బిచ్చమెత్తుట గౌరవనీయము కాదనియు దానివలన సోమరితనము ఎక్కువగుననియు తలచి దానిని నిరుత్సాహపరచుటకు మార్గముల నవలంబించియున్నారు. మన ప్రభుత్వమువారిలోను అదేవిధముగ సంచలనము కలిగినట్లు తెలియుచున్నది. రాష్ట్రమందు బిచ్చపువృత్తి లేకుండజేయుటకు మార్గములను ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని ఒకవార్త తెల్పుచున్నది. తక్కినరాజ్యములవలెనే మన ప్రభుత్వమువారు ఈవృత్తిని శాసనము క్రిందికి తీసికొనివచ్చిన తీసికొని రావచ్చును.

శాసనములవలన ప్రతిదానినికూడ నిరోధించుట సాధ్యముకాదు, సాధ్యమైనను కొన్ని సందర్భములలో కోరదగినదియుకాదు. బిచ్చమెత్తుకొని జీవించువారికి మొదట జీవనోపాయము చూపించినతరువాతగాని భిక్షాటనమును శిక్షార్హమైన నేరముగా చేయరాదు. ఇంకేదైన పనియు చేయజాలని వికలాంగులకు శరణాలయము లుండవలయును. మరియొక గౌరవనీయమైన జీవనోపాయ



"కృష్ణ"

[చదవానికిన కాలము 5 నిమిషాలు]

క్రిందటి క్రిస్‌మస్ శెలవులకథ. శెలవులకు ముందు ఆలోచించా. ఇంకా నీమకను గాల కమ్మల విషయం తేలలేదుగా. ఈ తడవ మా ఆవిడ మొండిపట్టే పట్టింది. ఎంతిచెప్పినా నదు. (పామిసులు యీాదఫా పరికిరావు కొంచెం త్వరపడి శాంతం వదలితినా ఫాస్టు మొదలెడుతుంది. అది మనముసలాయన, గాంధీగారు, నేర్పిన విద్యేగా. మాఆవిడ సత్యాగ్రహం మొదలెడితే వెల్లింగ్టన్ ప్రభువు ఆర్డినెన్సులు మూలబడాలిసిందే. ఏమీాతోచక ఓరోజు పత్రిక యిటూ అటూ తిరిగేస్తుంటే చటుక్కున ఒక వుపాయం తట్టింది. రాత్రి భోజనంచేస్తూ, "ఈసారి మద్రాసు పార్కుఫేరు బహుమజాగా వుంటుందట," అని ఒకఎత్తేశా. ఆడవాళ్లకు పుట్టింటికి వెళ్లాలంటే బహుసరదా. రెక్కలుంటే అమాంతంగా వాలరూ

"చాలెద్దురు! మీా వెక్కిరింపులు. మహా చంపేవారిమల్లేనే వూరిస్తున్నారు." అని ఒకచిన్న మందహాసం ప్రయోగించింది చాప "టక్"మని గాలంలో తగుల్కుండనుకున్నా.

"ఎబ్బే! నాకుకూడా చూడాలనుంది ఏమి లాభం! శెలవులలో యక్సామినేటీ తగలకుంటే వెళ్లుదాం" అన్నా.

"ఆ! మనం ఋంకపోయినట్లే" అనిమూ విరిచింది.

"నీకు నమ్మకంలేకుంటే ముందెళ్లు" అనేటప్పటికి సంతోషంతో గిన్నెడుపెరుగు నా విస్తర్లో పోసింది. నామీాద ప్రేమవల్ల కాదుసుమండీ!

ఎట్లాగైతేనేం శెలవులకు ముందే సాగనంపా. నా ఆశ ఏమిటంటే. కమ్మలమాట మరిచే తుకు జీవుడా అని బయటపడవచ్చు ఇంకో మాట. ప్రస్తుతంలో అప్పులు హిమాలయపర్వతాల్లాగ పెరిగిపోతున్నాయీా. ఆదాయంతక్కువ; ర్చెక్కువాయె పాపం సర్ జార్జిషుస్టర్ కష్టం నప్పటికి బోధపడ్డది సంసారం కొంతకాలం వానాచేశామంటే కొంతట్యాక్సు తగ్గుతుంది. శెలవుల్లో కచ్చేరీ పనులుకోసకం ఎల్లాగ. ఆఫీసుని కనకనా! క్రిస్మస్‌ట్రిప్స్ కొట్టిరావటానికి ద్దెం పెట్టడానికని బాంకితో పోస్టుపోరు చెయ్యటాకు మాదొర. నాపెల్లికళ్లాలని చెప్తామంటే మొన్ననేగా పిల్లలజాబితా యిచ్చి ఇంక్రిమెంటికి మొరపెట్టుకుంది. పెద్దచిక్కే వచ్చిపడ్డది. మా ఆవిడకు పెద్దజబ్బు చేసిందని బొంకాను. రబడి యీావిషయం మా ఆవిడకు అందజేస్తే నాకొంప మునిగినట్లే! "నేను బలికడం మీాకంతేదా! మరోపెండ్లి చేసుకోండి నే నేమైనా తొస్తానా!" అని నాన్‌స్టాంప్ శ్యాం పెయిన్ మొదలుతుంది.

..　...　...

పిల్లలకు మిఠాయిపొట్లాలతో, మాఆవిడ రిబ్బన్ ఫేస్‌పౌడర్లతో సైలుదిగా, ప్రయాణం డుగుతా నాకు మాఆవిడ యిచ్చే వారం స్సను గురించి వ్యంబరపడ్డా. వైస్రాయిగార్కి ట్టుకులోటా. మాఆవిడ ముస్తాబుగా సింగారించుకుని, మాపటాళానికి రంగురంగుల అంగీలు, ఫ్రాకులు, తొడిగి ద్వారందగ్గిర రిసీవ్‌చేస్తారా! మామగారింటికి వెళ్లిన అల్లుడికిచ్చే టీపార్టీలు, పిండివంటలనుగటు వైస్రాయిగారి బ్యాంక్వేటులు ఎందుకుపనికివస్తాయి.

బండిదిగా అటర్ డిసపాయింటుమెంటు నాకు రిసెప్షన్ లేకపోతేమానెగాని యిట్లోకిసామాన్లుకూడా మోయాల్సివచ్చింది. పిల్లలకు మిఠాయిపొట్లాలిస్తే విసిరికొట్టారు రిబ్బన్ వగైరాలుచూచి మాఆవిడ మూతి తిప్పింది- ఫలహారాలు లేకపోగా పచ్చిమంచినీళ్లైనాయివ్వలేదు ఈలానన్ను బాయ్‌కాట్ చేశారేమిటిచెప్మా అని ఆలోచించా.

విలింగ్డను పద్ధతి అవలంబించడమా, లేక ఇర్విను ప్రభువు పద్ధతివలె తలదువ్వి పారిపోవడమా అని ఆలోచించా. బీచ్‌కిపోయే త్రోవలో కాస్త కాఫీనీళ్లు కడుపులోపోసుకుని, యిసుకదిబ్బలమీాద కూర్చుని, ఆ లేచిపడుతూవున్న అలలవైపు చూస్తూకూర్చున్నా. "పెరుగుట విరుగుట కొరకే" అన్నగీతం అప్పుడు నాకు బాగాబోధపడ్డది ఆచల్లని చంద్రికిరణాలు అలలను ముద్దెట్టుకుంటున్నాయి వాటినుండి తప్పించుకోటానికి చందమామ పిల్లమబ్బులమధ్య అప్పుడప్పుడు దాగుడుమూత లాడుచున్నాడు ఆలాచూస్తూ కాస్సేపు ప్రకృతిలో లీనమైపోయా.

రాత్రి తొమ్మిదిగంటలకిల్లు చేరుకున్నా ఏదోరెండు మెతుకులు గతికి పడకగదిచేరాను. అదే మారంగభూమి. ఈయుద్ధం ముందటమహాభారత యుద్ధాలు, మొన్నటి మహాయుద్ధం మూర్యునిముందు దివిటీలు ప్రపంచముతో ప్రతిమానవుడు ఈయుద్ధంలో గెల్చినవాడే వీరుడుకాని, నెపోలియన్, విలింగ్డను, నెల్సన్‌లుకారు.

పదికొట్టారు మరోగంట దాటింది పండ్రెండు కొట్టారు. ఉహు! లాభంలేదు ఏదో ట్రూసుచేసుకుంటేగాని నిద్రపట్టడంలేదు ఇంతలో మాపటాళంలో ఒకరులేచి రాగంమొదలెట్టారు నాఅదృష్టవశాత్తు పాలడబ్బాలు నేపడుకునేగదిలోనే వున్నాయి మాఆవిడ ధుమధుమలాడుతూ గదిలోకిరాక తప్పిందిగాదు

"ఒకమాటిలారా"

"మీాకుపనిలేదు పంగూలేదు"

"పిచ్చివేషాలు వదలేసి యిల్లారా, లేకుంటే ..."

"లేకుంటేయేం"

అంటూ గిరున మూతితిప్పి వెళ్లిపోయింది

ఇదంతాస్థానబల మహాత్మ్యం వస్తుందో రాదో అనే అవమానభయంతో గోళ్లుకొరికితో గిల్లుకుంటూ కూర్చున్నా. అంతకంటే చేసేదేముందిమరి

"అంత మునిగిపోయే పనేముందో చెప్పండి" అంటూ మంచానికి ఆమడదూరాన నిల్చింది.

"ఏమిటీ గోలంతా"

"మీారు చేసినదగా, మోసం బాగా నేవుంది కమ్మలు కొనిపెట్టకానికి ఫిర్లేదంటే అవమానంట గాని, నీముక్కులాగ కమ్మలని ఇమిటేషన్ రాళ్ల విచ్చేదానికి అమ్మా ... నాకు ... నలుగుర్లో పెట్టుకుపోతే ... కలవారిల్లుగా వుండేది పోనీ నాఅవమానం ... చూకోన్నా"

"అంతేగా మళ్లకొందాంలే ... పడివుంటూను"

"అవును ... ఎప్పుడు చే ... నేవుంటూయ"

"అయితే యిప్పుడే అంటావు. నాకుశెలవులు ... తో"

"...　."

"రావన్నమాట నీముక్కపాలాల కమ్మలు యిచ్చేదాకా అంతేనా"

"...　...　..."

మరుసటిరోజు బిక్కమొగంవేసుకుని క్రిష్ణించి బిచానాకట్టా

అలీఘర్ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సెలర్‌గారి రాజినామా

విశ్వవిద్యాలయముపై హైదరాబాదులోని ప్రాత విద్యార్థుల ఆగ్రహము

హైదరాబాదు, (దక్కన్) మే ౧౦—

అలీఘరు విశ్వవిద్యాలయము వైస్‌ఛాన్సెలరు పదవిలోనున్న రాస్‌మాసూద్‌గారు తమపదవికి రాజీనామా యొసగిరి కోర్టువారు ఉన్న సినొర్డుమెంటు వెత్తి వేయుటకు కామునేని యొకకమిటీని నియమించుటయును, రిజిస్ట్రారు పదవిని గురించి చేసినసూచనలను త్రోసివేయుట యును, వీరి రాజీనామాకు కారణములు

అలీఘరు విశ్వవిద్యాలయము ప్రాతవిద్యార్థు లనేకులు హాన్సేన్ బెల్గ్రామిగారి యధ్యక్షతను సభచేసి, ముసల్మానుల విద్యాభివృద్ధికి వారు చాలపాటుపడిరనియు, విద్యావిషయమున వారు చాలఅనుభవ శాలురనియు, అలీఘరు విశ్వవిద్యాలయాధికారులు వారురాజీనామా యిచ్చుటవలసిన పరిస్థితులను కల్పించకపోవ్వలెనే వారు — రాజీనామా నియమనిసి వచ్చినచో అలీఘరు విశ్వవిద్యాలయమునకు నిజాము ప్రభుత్వము చేయుచున్న సహాయము నాపివేయవలెనని తీర్మానించిరి. సర్ అక్బర్ హైదరిగారు వేరేపనియుండుటవలన సభకురాజాలకపోయిరి　[ఆ. ప్రె.]

మహాత్మునికి బహిష్కారము

అంగులు డెప్యూటీ కమిషనర్‌గారి ఆజ్ఞ

కారణము తెలుప నిరాకరించుట

ఒరిస్సాలో గాంధీగారు జర్పగూడా, సంబలపూరు అంగులులలో ప్రచారమొనర్చిరి, ఈ స్థలములలో వారుఅస్పృశ్యతా నివారణమునుగురించి యుపన్యసించిరి. త్రాగుడు దురభ్యాసమును మానవలసినదనియు, చరకాను చేపట్టవలయునని యును వారు ప్రజలను ప్రోత్సహించిరి

అంగులులో ఒక విచిత్రవిషయము జరిగినది. గాంధిమహాత్ముడు అంగులుకర్తుకని తెలియగనే, అచ్చటి ప్రముఖులు దేవేంద్ర దత్తుగారు డిప్యూటీ కమీాషనరగు స్టోలింగు గారిని దర్శించి గాంధీగారిని తమయింట దింపుకొనుట కనుజ్ఞను కోరిరి స్టోలింగుగారందు కనుమతింపలేదు ఆకారణమువలన గాంధీగారును వారి యనుచరులును ఒక మామిడితోపులో ప్రత్యేక గుడారములలో నివసించిరి ... నిమిత్తమై ... గారు ... వారికి ... కారణము ... తెలిపికను జిల్లాడగము కోరెను

... తేదిని ... దేశము.

కడపటి వార్తలు

మే నెల ౨౫ వ తేదివాడు బెంగాల్ గవర్నరు సర్ జాన్ ఆండర్సన్ గారును వారికుమార్తెతో గూడ డార్జిలింగు లో గుఱ్ఱపు పందెములను చూచుచుండగా సమీపమునుండి ఇద్దరు బెంగాలీ యువకులు గవర్నరుపై రివాల్వరుగుండ్లను ప్రేల్చిరి. దైవానుగ్రహమువలన ఆండర్సనుగారు కుమార్తెతో టి తప్పించుకొనిరి. ఆసందర్భమున అరెస్టుచేయబడినవారు అందులో ముగ్గురిని జమానతుపై వదలవలెననిదిగ డార్జిలింగు డిప్యూటి మేజస్ట్రేటు గారికి దరఖాస్తుయివ్వబడెను. ఆముగ్గురును కళాశాలలో చదువు చున్న లేక గత సంవత్సరమునసే చదువుముగించినవారు వారు సంవత్సరాంతపరీక్షలైనపిమ్మట విశ్రాంతికై డార్జిలింగువచ్చి పందెములచూచుటకు వచ్చియుండిరి. అయితే రివాల్వరు గుండుప్రేలకవిని వారు భయపడి పరుగెత్తుచుండగా పోలీసులు అనుమానముతో అరెస్టుచేయబడిరి. వారికి రాజకీయములతో ఏలాటిసంబంధములేదనియు జమానతు ఎంతమొత్తమునైన నొసగెదమనియు దరఖాస్తులోనున్నది

—

పాట్నాలో అఖిలభారత కాంగ్రెసు కమిటీసభలో స్వరాజ్యపక్షము వారికి అపజయము కల్గుచూచవలసివచ్చుచున్నది. బొంబాయిలో మరొక కాంగ్రెసు నాయకులసభలో కాంగ్రెసు మహాసభగాని శాసనసభల బహిష్కారమును తీసివేయుటలేదని తీర్మానింప బడెను. ఇంకొక తీర్మానము స్వరాజ్యపక్షమునకు స్వాతంత్ర్యముకూడదనుచున్నది

ప్రతిచోటను కాంగ్రెసు సోషలిస్టుల ఆటంకము ఎక్కువగుచున్నది. అయితే అన్సారిగారు సోషలిస్టుల విధానమునకిది సమయముకాదని ఢిల్లీలో యీరోజు తెల్పిరి

ప్రకటన

ఇత్తిల్లానామ హాజరి ప్రతివాది మహకమే లదాలతు మున్సఫీ సమస్థా జటప్రోలు తా౹౹ ౧౬ ఖుర్దాదు సన్న ౧౩౪౩ ఫసలి

బయిజ్లాసు
పండితు, కే. రామచంద్రరావుసమస్థాజటప్రోలు ముస్తఖరు కొల్లాపురం

నెంబరు మొకద్దమ
(౧౫) సన్న ౧౩౪౩ ఫసలి

వాది:—సత్రాపు వెంకోబరావు వల్దు అంబాజిరావు కులం (బ్రాహ్మణ సా౹౹ కొల్లాపురం

ప్రతివాది:— వెంకటరామయ్య వ౹౹ లక్ష్మయ్య కులం (బ్రాహ్మణ సా౹౹ దగడ

వ్యాజ్యము:— రు ౩౦-౦-౦ లు హాలీలు యిప్పించుటకు.

బనాం వెంకట్రామయ్య ప్రతివాది.

పైమొకద్దమాలో సీపేరట రెండుమూడు పరియాయములు సమనలు జారిఅయ్యి దగడ, దగడపల్లి, ధర్మాపురం, మరియు వేలూరులో తామీలు చేయుటకు వెతుకగా నీవు కనపడియుండలేదు. ఒకరోజు ఒకచోటను, రెండవరోజు మరి ఒకచోటను యిదేవిధముగా నీవు తిరుగుతూవున్నట్లు సంగతి తెలిసినది. మొత్తముపై సమనలు తామీలుకాలేదు. ఇప్పుడు యీ మొకద్దమాలో తా౹౹ ౧ అమర్దాదు సన్న ౧౩౪౩ ఫసలిరోజు ఆదివారం ఉదయం (౧౧) ఘంటలకు జవాబుకొరకు పెషీ ఏర్పాటు అయివున్నది. గాన నీవు స్వయముగా గాని, వకీలుపరముగాగాని, తగినముఖ్తారు మూలకముగాగాని హాజరుఅయ్యి జవాబు దావా చేయవలెనినది.

రామచంద్రరావు
మున్సఫు

పిల్లనీయలేదని హత్య

తిర్చావళ్లి అరువతళోక పిల్లను ప్రేమించెను. కాని పి ల్లతల్లిదండ్రులు ఇష్టపడక మరియొకనికిచ్చి వివాహముచేసిరి. అత డు క్రోధపూరితుడై పిల్లయున్న గృహములోనికి ఖడ్గహస్తుడై దూరజెను. అంతఃపురమునందే పిల్లయొక్క మామను కత్తితో పొడిచెను. తరువాత గృహములోనికిపోయి నిద్రించుచున్న వారిపైబడెను. పిల్లను పిల్లఅత్తగారిని పిల్లమగని బావను వాడి కత్తితో పొడుచుటకు తలపడెను. ఇంటిలోనివారి కేకలవిని ఇరుగు పొరుగువారువచ్చి అతనిచేతిలోని ఆయుధమును లా గికొనిరి. కాని పోలీసువారు ౧౦ మైళ్లదూరమువరకు వెంబడిం చినపిదప వాడు పట్టుకొనగలిగిరి.

కొండబండక్రింద భార్యాభర్తల చావులు

ఢిల్లీ సమీపమున కొండప్రాంతమున కూలివాండ్రు కొందరు పనులుగొట్టుచుండిరి. కొండనుండి రాతిబండలను విడ దీయుచుండగా, ఒకపెద్ద రాతిబండ విపరీతమైన ధ్వనితో క్రిందికొరిగివచ్చెను. కూలివాండ్రందరు భయపడి నలుదిశలకు పరుగెత్తిరి. రాతిబండక్రింద పడిభార్యాభర్తలిద్దరు హతులైరి. బహుప్రయాసపడి వీరిని బైటికి తీసిరి. ఆసుపత్రికి తీసుకొని పోవుదారిలోనే వీరు ప్రాణములను విడచిరి. వీరిపిల్లలిద్దరు వీరి దగ్గరనే ఆడుకొనుచుండిరి. స్వల్పగాయములతో వీరు మృత్యు ముఖమునుండి బైటపడిరి. నలుగురు పనివాండ్రకు స్వల్పగా యములు తగిలినవి.

గ్రామమంతయు కాలిపోవుట

షికర్పూరు సమీపమునయున్న లూజన్ గ్రామమున ఒక హరిజనుని ఇంటిలో నిప్పురాజేసి గుడ్డలుతుడుచుటకై కాలు చుండెను. నిప్పు ప్రజ్వరిల్లి ఇల్లంటుకొనెను. క్రమముగా కొన్నిగంటల పర్యంతము గ్రామమంతటను చుట్టుపెట్టినది. కొన్ని పశువులు మరణించినవి. గ్రామమంతయు పరశురామ ప్రీతియైనది.

దొంగప్రచారకులు

రంగూనులో బౌద్ధమత ప్రచారకులమనియు, హాస్పిటలు కట్టించుచున్నామనియు చెప్పి, ఉన్నతోద్యోగులవద్ద ప్ర ప చందాలుగైకొని కొందరు మోసగించుచున్నారు. అట్టి వారియిద్దరు అరెస్టుచేయబడిరి.

ఉద్యోగము లిప్పింతునన్న దొంగ

త్రిచనపల్లి నివాసియగు సుందరం నాయుడు అను వాడొకడు మే ౩ తారీఖున తిరుచనాపల్లిలో అరెస్టుచేయ బడి సెషన్సుకోర్టుకు పంపబడెను. ఇతడు ఉద్యోగములేని వారికి రైల్వేయందు ఉద్యోగములు యిప్పించుదునని చెప్పి పై కము తీసికొని మోసగించినటుల తెలియుచున్నది. అతడుతిరు చనాపల్లి గోల్డెన్‌రాక్ వర్కుషాపు మేనేజరు దొంగసంత కముతో కొందరికి ఉద్యోగములో చేర్చుకొను ఉత్తరవుల నొసంగెనని తెలియుచున్నది.

పాట్నా ప్రాంతపు బావులలో శవములు

కారణమునకై పోలీసుల పరిశోధన

మే ౭ వ తేది రాత్రి ఒకఖైదీ రైలులో ప్రయాణము చేయుచు తప్పించుకొని పారిపోవుటకై నడచుచున్న రైలునుండి దుమికెను. వెంటనున్న పోలీసుజవాను రైలునిలిపి వెదకుచుం డగా ఖైదీ గాయములతో కదలలేకుండ పడియుండెను.

పాట్నా చుట్టుపట్ల కొన్ని పల్లెలను ప్రాంతములందు గల నూతులలో శవములు దొరికినందున పోలీసువారు విచా రణ చేయుచున్నారు. ప్రజలవద్ద డబ్బు దోచుకొన్న పిదప దొంగలగుంపు వారిని చంపి నూతులలో పడవైచుచున్నారని తెలిసెను. వారి వస్తువులకొరకు పోలీసువారు వెదకుచుం డగా యివి బయల్పడెను. కొందరిని అరెస్టుచేసిరి. వారికి జా మీనిచ్చుటకు నిరాకరింపబడెను.

పాట్నాలో మతసంబంధ కలహము

పోలీసులు తుపాకులు కాల్చుట

మే ౫వ తేది శనివారము సాయంకాలము పశు సహా యసంఘమునకు చెందిన స్వామిప్రకాశన్, వేర్సింగుగార్లు మున్నగువారు ౨౫౦ గోవులను నేపాల్ కంచెలకు తోలుకొ ని వెళ్లుచుండిరి. అక్కడ గ్రామములలోని మహమ్మదీయులు వీరిని అడ్డగించి తమపశువులు వీరిమందలో కలిపినవని పేచీపెట్టిరి. తమ పశువులున్నచో మెజిస్ట్రేటు విచారించి పంపెద మని ఆధీయమిచ్చినను లక్ష్యపెట్టక మహమ్మదీయులు అవ్వల ను తోలుకొనిపెళ్లువారినిగూడ కొట్టిరి. బ్రతుకు జీవు దాయని పశుసహాయ సంఘ ప్రచారకులు పారిపోయి పరుగెత్తి ప్రభుత్వాధికారులకు, రిలీఫ్ సంఘమువారికి తెలియజేసిరి. జరి గినపరంగతి పందర్భములు త్వరలోనే చుట్టుప్రక్కల ప్రాంతము హిందువులు మహమ్మదీయులు గుమిగూడి వారంభించిరి. మ రునాడుదయము హిందువులు పలువురుచేరిగోవుల నిచ్చివేయు డనికోరి మహమ్మదీయులు నిరాకరించిరి. సబుడివిజనల్ ఆఫీ సరు అర్ధరాత్రివేళనే అక్కడికి వెళ్లియుండుటచేత అల్లరు లు జరుగకుండా కాపాడిరి.

సోమవారము ఉదయమున ౧౫౦౦ వేలమంది హిందువులు గుమిగూడిరి. కాంగ్రెసు కార్యకర్తగు ఠాకూరు రమణసింగు గారి సహాయమున పోలీసుఅధికారులు హిందువులను సమ్మతి పరుప ప్రయత్నించిరి. ప్రయత్నము ఫలించెను. కాని ఇంత లో మహమ్మదీయులు హిందువులను కొందరిని కొట్టినందున హిందువులందరును తిరుగబడిరి. పోలీసువారి మాటను వీరు లక్ష్యపెట్టలేదు. గత్యంతరములేక పోలీసువారు తుపాకుల నుపేల్చి గుంపును చెదరగొట్టిరి. ౧౫ మందిని అరెస్టుచేసిన టుల తెలియుచున్నది. ఇంకను పరిస్థితులు చక్కబడలేదు. లోలోపల వైషమ్యములు ప్రజ్వరిల్లుచున్నవి. పోలీసు అధికా రులు తగు కట్టుదిట్టములను చేసిరి. సోమవారము నలుగురు హిందువులు గాయపడిరి. గాయములు తీవ్రమైనవి కావు అధి కార ప్రకటన వెలువడలేదు.

ముసల్మానుల పరస్పర కలహము.

బంద్రా జిల్లానుంచి యిట్టిదొకవార్త తెలియుచున్న ది.—ఒక పశువధశాల సమీపమున మహమ్మదీయబాలు రు కొందరు వినోదార్థముగా ఆటలాడుకొనుటకై ఒకటాజి యామందిరమును నిర్మించిరి. దానియెదుట ఆ మహమ్మదీయ బాలురు పాటలు పాడుచుండిరి. మరికొందరు మహమ్మదీ యులకిది యిష్టములేక ఒకపిల్లవానిని బెత్తముతో కొట్టిరి. అం తట ఆపిల్లవాని తరఫున కొందరు మహమ్మదీయ పెద్దలు కొట్లా టకు వచ్చిరి. మహమ్మదీయులు రెండుపార్టీలుగా ఏర్పడికొ ట్టుకొనిరి. ముగ్గురికి తీవ్రమైన కత్తిపోట్లుతగిలెను. పోలీసువా రు యిద్దరిని అరెస్టుచేసిరి.

డేరాడూనుకు జవహర్‌లాలుగారిని తెచ్చుట

డేరాడూను ఎక్స్‌ప్రెసులో పండిత జవహరలాలు నె హ్రూగారిని కలకత్తానుండి డేరాడూను తీసుకొని వెళ్లుచు న్నారని తెలిసి మే ౧ వ నాడు సాయంకాలము ఎక్స్‌ప్రెసు లక్నో రైలుస్టేషనుకు వచ్చుసరికి మోహనలాలు సాక్సెనా, బి బి గుప్తగార్లు మున్నగు కాంగ్రెసునాయకులును మరి పె క్కుమందియును స్టేషనుకువచ్చి నెహ్రూగారిని సందర్శించి రి. "వందేమాతరం" అని వారందరును జయధ్వను లొనరిం చుండ రైలుబండి కదలినది.

శాసనోల్లంఘనముచే ఖైదీ పట్టాపోవుట

నాకపాలీలో ఖైదీగానున్న మనోరంజన చౌదరీగా రు ౧౯౩౦ లో నొకసారి మరల ౧౯౩౨ లో నొకసారియు ను సత్యాగ్రహమున పాల్గొని శిక్షింపబడుటచేతను, సత్యా గ్రహమొనరించునట్లుతడు యిప్పటికిని యితరులను ప్రోత్సా హపరచుచుండుటవలను నేటినుండి మూడునెలలవరకు నత డు ఖైదీగా పనిచేయగూడదని కలకత్తా హైకోర్టువారు మే [illegible] నాడు ఆజ్ఞాపించిరి.

సత్యాగ్రహులకు ఉద్యోగములులేవు

"సత్యాగ్రహమున పాల్గొనినవారికి మీరు ఉద్యోగ ముల నియ్యకూడదు. మీరటులైనను సత్యాగ్రహులకు ఉ ద్యోగముల నిచ్చునెడల ౨౦౦ వేల రూపాయల గ్రాంటు నిలి పి వేయబడును" అని రాష్ట్రీయప్రభుత్వమువారు జబ్బల్పూ రు మ్యునిసిపాలిటీవారికి వ్రాసిరి. దీనిని గూర్చి అధ్యక్షుడు ద్వారకాప్రసాదమిశ్రగారు సంఘసభలో సభ్యుల అభిప్రా యములను తెలియగోరెను. ఉద్యోగుల నియ్యవలెననియే హెచ్చుమంది తెలిపిరి. అంతట కాంగ్రెసు వాదియగు ని ర్మేంద్ర నాథసీలుగారిని కార్యదర్శిగా నియమించెను. సీలు గారు న్యాయవాది ఇతడు సత్యాగ్రహమున పాల్గొనెనని దొరతనమువారు తనవృత్తిని పట్టాను రద్దుపరచిరి. కాని యిపుడి తడు న్యాయవాదిగా పనిచేయుటకు వీలులేదు.

నిషిద్ధగ్రంథముల నుంచుకొన్నందుకు శిక్ష

నిషిద్ధ సారస్వతమును తనవద్దనుంచుకొన్నందుకు ఖుల నా వాస్తవ్యుడు సుశీలచంద్ర నారాయణ చౌదరిఅను యువ కునికి బెంగాలు విప్లవ నిరోధశాసనముక్రింద పావరు సబ్ డివిజనలు మేజిస్ట్రేటు ౪ నెలలు జైలుశిక్షవిధించెను. చౌదరి తమ్ముడునుగూడ ప్రాసిక్యూషను చేయబడెనుగాని మేజిస్ట్రేటు అతనిని విడుదలచేసెను.

జైలులో చెప్పినమాట విననందుకు శిక్ష

బారిసాలు వాస్తవ్యుడు నాగేంద్రనాథ గుప్తగారు బెం గాలు క్రిమినలు లాసవరణచట్టముక్రింద మిడ్నపూరు సెంట్ర లు జైలులో డెటిన్యూగా నున్నారు. జైలులో క్రమశిక్షను భంగముగా తప్పుచేసిరని వారికి ౧౫ రోజులు జైలుశిక్ష విధిం పబడినది.

పోలీసుస్టేషనుపై బాంబులు

శివపూరుపోలీసుస్టేషనుభవనముపై ఆదివారం ౨ గం॥ సమయమున వాల్గుబాంబులు వేయబడినవి ఒకజవాను గాయపడెను

ఇరువురుయువకులు పరుగిడుచుండగ పోలీసుజమానులు వారినివెంబడించగ వారొక బాంబును జారవిడువగ నది ప్రేలి ఒకయువకుడు గాయపడెను, చివరకు వారిరువురు అరెస్టు చేయబడిరి వారిపేర్లు భోలానాథ్ ముఖర్జీ, మోహన్లాలునాగు అని తెలిసిరి

అప్పీలులో ౨ ఏండ్లశిక్ష రద్దగుట

పోయిన సెప్టెంబరు నెలలో లాహోరీ పోలీసురాణా మీద బాంబుపడిన సందర్భమున బాలభారతసభాధ్యక్షుడైన దేవదత్తుఅను ౧౫ ఏండ్ల కుఱ్ఱవానికి మేజస్ట్రేటు ౭ ఏండ్ల కఠినశిక్ష విధించియుండెను. దానిమీద హైకోర్టునకు అప్పీలుచేయగా ఈదినము న్యాయ మితేగారు శిక్షరద్దుపరచి నిందితుని విడుదలచేయించిరి.

విప్లవాందోళకుల పట్టినందుకు బహుమతులు

జడ్జిగారి హత్యానేర సందర్భములోను, చిట్టగాంగు ఆయుధాగారపు దోపిడికేసు సందర్భములోను, డాల్హౌసీ స్క్వేరు కుట్రకేసు సందర్భములోను, తదితర కేసుల సందర్భములలోను తప్పించుకొని తిరుగుచున్న ముద్దాయీలు ౩౫ మందికలరు వారిని పట్టియిచ్చేవారికి వేర్వేరు బహుమానములు రొక్కంగా యివ్వబడునని పోలీసువారు ప్రకటించిరి, ఈ బహుమానం మొత్తం ౯,౦౫౫/లు

వినాయక సవర్కారుఅరెస్టు

వినాయక దామోదర సవర్కారుగారు ౧౯౨౪ సం॥న విడుదల చేయబడి నప్పటినుండి రత్నగిరిజిల్లా దాటకూడదని ఉత్తరువు చేయబడినవారు మే ౨ వతేదినాడు అరెస్టుచేయబడి జెయిలులో నుంచబడిరి

గాంధిగారు పాదచారియగుట

వెనుక శ్రీబుద్ధుడును శంకరరామానుజ మధ్వాచార్యులున్నగు మతస్థాపకులును కాలినడక నేదేశసంచారముచేసి తమసిద్ధాంతములను ప్రజలకు బోధించుచుండిరి అందువలన వారు ప్రజలఆదరమును హెచ్చుగా బడయగలిగిరి గాన పటువలె వెళ్లుటయే మంచిదని యిపుడు మహాత్ముడు అట్లుచేయుచున్నాడు వెనుక మోటారుకారులు లేకపోయినను మానులుబండ్లు లేకపోలేదుగాని పూర్వాచార్యులు వాటిని ఉపయోగించుకొనలేదు

ప్రాణము రక్షించబోయిన హరిజనులు

సనాతనులచే ఆటంకపరుపబడుట

నాగపూరులో పాతపేటయను జల్తరోడ్డులో ఒక నవవయువతి ఒకనూతివద్ద నీళ్లుతోడుచు కాళ్లుజారిపోయి నూతిలోబడి కేకలు వేయుచుండెను ఆకేకలువిని యిద్దరుహరిజన యువకులు పరుగిడివచ్చి నూతిలో దుమకబోగా నటనున్న మూర్ఖురాండ్రగు సనాతన స్త్రీలు వారినినిరోధించిరి ఈలోగా ఆయువతి మునిగిపోయి మృతినొందెను ఆరీతిగా నా స్త్రీలు ఆమె ప్రాణమును హరించిరి

నిమ్న జాతులకు బంకభూములు

ఓ నీ మాసెసుగారు సుపరిపాలన శాసనసభ్యుడు మేస్టరు నాయడు ప్రభుత్వమందిరమున ... కార్యదర్శి జె. ఏ తార్న్ ఐ. సి. ఎస్. గారిని ఇంటర్వ్యూచేసి గుంటూరుజిల్లాలో లంకభూములను నిమ్నజాతులకు ఒసంగుటగూర్చి విన్నవించిరి.

ఇదివరకు కొన్ని లంకభూములను కేవలము నిమ్నజాతులవారికి మాత్రము ఒసంగుచుండిరి కాని యిటీవల ప్రభుత్వమువారి ఉత్తరువు ప్రకారము యాభూములను నిమ్నజాతులకేయితరజాతి రయితులకుగూడ పంచుచున్నారు, ఇందువలన నిమ్నజాతులవారికి నష్టము వచ్చుచున్నది మరియుభూములు అమ్మినపుడెల్ల నిమ్నజాతునివారికి ధరవిషయమున ప్రభుత్వమువారు యొక్కువ సౌకర్యము లొసంగవలెననియు, తార్న్‌గారిని మాసెసుగారుకోరిరి. తార్న్‌గారు సానుభూతితో విచారింతుమనిరి

సిల్హట్టులో తుపాను

ఏప్రిలు ౩౦ తేదిలో సిల్హటులో తుపానుగాలి వీచెను. వీచిన తుపానుగాలివల్ల ౧౩ గురు మరణించిరని యింతవరకు తెలియుచున్నది

౪౫ మంది ఏమైరో అంతుతెలియుటలేదు గాయములు, దెబ్బలు తగిలినవారిసంఖ్య ౩౦౫ కు మించిపోయినది. ౪౫౦౦ ఇండ్లునూలిపోయెను. శవములింకను సుర్మానదిపైన తేలిపోవుచున్నవి. కష్టసహాయ సంఘమొకటి వసంతదాస్ గారి యధ్యక్షతనువేర్పడి సహాయమునకై కలకత్తా మేయరును, పి. సి రాయ్‌గారికిని తంతివార్త పంపిరి.

హరిజనులను సవర్ణులు కత్తితో పొడుచుట

దేవాలయము దగ్గరకు వచ్చినందుకు

పోలాచేకి చేరువనున్న పెంద్రపాలెం గ్రామమునకున్న దేవాలయమునకు చేరువగా మారీ,పలని అను హరిజనులిద్దరును నడచి వెళ్లుచుండగా ముగ్గురుసవర్ణులు వారినిద్దరిని కత్తులతో పొడిచిరి. వారు దేవాలయము దగ్గరకు వచ్చిరనియే వారుపొడిచిరి వారినిద్దరిని దొరతనమువారి హాస్పిటలుకు తీసుకొని వెళ్లిరి

సంస్థానవార్తలు

నిరుద్యోగసమస్యా పరిష్కారము

రాంపూరు ప్రభుత్వముకమిటీని నియోగించుట

రాంపూరు సంస్థాన ప్రకటనశాఖాధికారి అసోసియేటెడుప్రెస్సుకు క్రిందివిధముగా తెలియజేయుచున్నారు —

రాంపూరు సంస్థానములో నిరుద్యోగమును పోగొట్టుటకును ప్రజల ఆర్థికస్థితిని చక్కబఱచుటకును మార్గములను సూచించుటకై రాంపూరు ప్రభుత్వమువారు అధికారులతోను అనధికారులతోను కలిసిన ఒకకమిటీని నియోజించినారు, ఒకపక్షములోపల నివేదిక సిద్ధము కావచ్చుననియాశ

రాంపూరులో నిరుద్యోగులుఅగు ప్రపఠితరపున రాయబారులుకొందరు మంత్రివర్గాధ్యక్షునితో తమకష్టములను విన్నవింపుకొనిరి వారు ఓపికతో వంతయువినిరి వారును రాజకీయ మంత్రియుకలిసి ప్రజలు తమకష్టములను క్రొత్తగా నియోజించిన కమిటీవారికి తెల్పుకొనవచ్చుననిరి.

బరోడారాజ్యములో గ్రామోద్ధరణము

బరోడా ప్రభుత్వమువారు కోశాంబిలో గ్రామోద్ధరణప్రచారకేంద్ర స్థానములను స్థాపించినారు వాటినిఎందుకు స్థాపించినది ప్రభుత్వమువారొక ప్రకటనలో వివరించుచున్నారు

గ్రామస్థులు సంవత్సరములో ఎక్కువకాలము పీసనియులేక ఊరకుండవలసి వచ్చుచున్నది. ఈనిరుద్యోగమును తీసివేయుటకై చేతిపనుల అభివృద్ధియు తయారగు వస్తువుల అమ్మకమునకు తగినసౌకర్యములును సూచింపబడినవి.

గ్రామోద్ధరణమందలి ఋణములు ఎక్కువగానుండుటనుగూర్చినది ఈమధ్యబరోడా ప్రభుత్వమువారు రాష్ట్రమందలి సాంఘికార్థిక పరిస్థితులను పరిశీలింప జేసియున్నారు ఆపరిశీలనవలన ఋణము లెక్కువగా నున్నట్లు తేలుటచే ఆఋణభారమునుండి గ్రామస్థులను తప్పించుటకు మార్గములు సూచింపబడినవి

రైతులలో ఈవిషయమై ప్రచారము తగినంత జరిగినగాని ప్రయోజనము లేదని ప్రకటనసూచించుచున్నది.

గ్రామోద్ధరణ కేంద్రము రైతులందరికిని వివిధములైన ఉపవృత్తులనుగూర్చిన జ్ఞానమును అందజేయుటకై యత్నము చేయును.

గ్రామముల ఆరోగ్యము, రోడ్లు మొదలగువాటి యభివృద్ధి ఇట్టివిషయములన్నిటిని చూచుకొనుటకై గ్రామపంచాయతీల నేర్పరచుటయు విధానములో నొకయంశమై యున్నది

లిపివాదము

బరోడాలో ఇప్పుడు రాష్ట్రమునకంతయు ఏలిపి ఉపయోగింప వలసియుండునుఅని ఒకవాదము ప్రాముఖ్యము వహించి యున్నట్లున్నది మహారాజాగారు స్వయముగా హిందీభాషను దేవనాగరలిపిని అభిమానించుచున్నను విద్యాశాఖవారికి ప్రస్తుతము స్వాతంత్ర్య మిచ్చుటచే విద్యాశాఖ నాయకులు రోమను లిపినిగూర్చి ప్రజాభిప్రాయమును తెలిసికొన గోరుచున్నారు.

తినువస్తువులలో కల్తీచేయువారికిశిక్ష

భోజనపదార్థములలో కల్తీచేయువారికిగాని, కల్తీచేయబడినట్టి భోజనపదార్థముల నమ్మువారికిగాని మొదటిసారి రూ ౫౦౦ లను మరియొకసారి ఆదేనేరము చేసినచో రూ ౧౦౦౦ లను శిక్షవిధింపబడునట్లు బరోడాలో ఒకశాసనము ప్యాసుచేయబడినది ఒకవస్తువునకు నిజముకాని గ్యారంటీ నిచ్చుటయు జుర్మానావేయ దగిననేరముగా చేయబడినది. ప్రస్తుత మీచట్టము బరోడా నగరమునకు మాత్రమే అన్వయించును

జయపూరు క్రొత్తరాజ్యాంగము

జయపూరు సంస్థానములో ఏప్రిలు ౨౯ నుండి క్రొత్త రాజ్యాంగము అమలుకువచ్చినది దానిప్రకారము మహారాజాగారు అధ్యక్షుడుగను లెఫ్టినెంట్ కర్నల్ సర్. ఎచ్ బి సెయింట్ జాన్ గారు ఉపాధ్యక్షుడుగను విద్యాశాఖమంత్రి భూమ్యాదాయ శాఖమంత్రి మరింకొక మెంబరు సభ్యులుగను గల ఒక కౌన్సిలు సహాయముతో మహారాజాగారు పరిపాలన చేయుదురు జాగీర్లవిచారణ కమిటీ, ఆయుధములు మందుసామానులు, రెసిడెంటుగారితో సంభాషణము (బ్రిటిషుకోర్టులలోనున్న నేరస్థులను వశముచేసికొను విషయమునను, న్యాయశాఖనారి ప్రశ్నల విషయమునను, న్యాయశాఖవారి సంప్రదింపులను జరిపెదరు. వివిధశాఖల సెక్రెటేరియటు (కార్యదర్శికార్యములు) ఇవన్నియు మహారాజాగారి రిజర్వుడు విషయములుగా ఉపాధ్యక్షునిచే పాలింపబడును. మంత్రివర్గములోని అన్నిశాఖలపై మొత్తము తనిఖీకూడ ఉపాధ్యక్షుని విచారణలో నుండును.

ప్రభుత్వోద్యోగులకు రాజకీయ బహిష్కారము

జయపుర సంస్థానముఆజ్ఞ

జయపురం సంస్థానములో ఉపాధ్యక్షులవారు ప్రభుత్వముయొక్క నౌకర్లనడవడి విషయమున నిబంధనల నేర్పరచినారు తమతమ శాఖలలో ఉన్నతాధికారుల అనుజ్ఞలేనిది ప్రభుత్వోద్యోగులు సారస్వత సంబంధమైన పనులనుగూడ చేయుటకు హక్కులేదు, ముందుగాతమ ఉన్నతాధికారి అనుమతి పొందనిది ప్రభుత్వోద్యోగి ఎటువంటి పత్రికతోనైనను ఏవిధముగానైనను ప్రచార సంబంధమును కల్పించుకొనరాదు. జయపుర సంస్థానమునకు సంబంధించిన ఎట్టిరాజకీయములకుగాని తోడ్పడరాదు, వలయుచో ప్రభుత్వచర్యలను బహిరంగముగా ప్రజలకు తెలియునట్లు సమర్థించవచ్చునేగాని మతియేవిధముగానైన ముందుగా దర్బారువారి అనుమతిలేనిది పత్రికలకేమియు వ్రాయరాదు.

బరోడా దివానుకు ఇండియా ప్రభుత్వపదవి,

బరోడా సలహా సభసమావేశము ఏప్రిలు ౧౮ వ తేదినాడు జరిగియుండవలసినది జూను ౩ వ తేదికి మార్చబడినది

బరోడా దివాను, సర్, వి టి కృష్ణమాచారిగారు సంస్థాన సంబంధమైనపని విషయములో ఏప్రిలు ౨౮ వ తేదిని సీమకుపోయి మే ౨ వ తేది తిరిగి బరోడాకు ప్రయాణమైరి వారు నాల్గునెలల సెలవుగైకొని మే ౨౮ వతేది యూరోపా సంచారమునకు పోవుదురు వచ్చే సంవత్సరములో వారి ఉద్యోగకాల పరిమితి పూర్తియగును ఈలోగానే క్రొత్తదివానుపేరు పరిష్కరింపబడును సర్ వి టి, కృష్ణమాచారిగారికి ఇప్పుడు ఇండియా ప్రభుత్వములో సర్ జోసఫ్ గారి స్థానమీయబడునను ఒకవదంతి ఈమధ్యబయలుదేరెను కాని ఇపుడు ఇదియెంతమాత్రమును సత్యముకాదని తెలియుచున్నది కొడినారు విషయములపై ప్రభుత్వమువారి కడపట్టి ఉత్తరువులకై అందరును ఆత్రముతో చూచుచున్నారు

కచ్ యువక మహాసభ

కచు యువక మహాసభ భుజులో మే ౧ వ తేదినాడు ప్రారంభ మయ్యెను సభలో అధ్యక్షుడును ఆహ్వాన సంఘాధ్యక్షుడును తమ తమ ఉపన్యాసములలో కచు సంస్థానముయొక్క హీనస్థితి వర్ణించిరి, కచు సంస్థానము నానాటికి క్షీణించుటకు కారణమేదియో ఇదివరకు వైస్రాయిగానుండిన ఇర్విను ప్రభువుగారు ఆసంస్థానమునకు పోయియుండిన సమయమున సూచించియున్నారు ఇర్విను ప్రభువుగారి సూచనల ననుసరించు ఎట్టిచర్యయు గైకొనబడలేదు కచు సంస్థాన వాణ్యమగు కోరీయొక్కయు, బ్రిటిషు యిండియారూపాయియొక్కయు విలువవిశేషముగా మారుచున్నందున కష్టముగానున్నది. ప్రారంభవిద్యాలయములు తక్కువ యగుటచే అజ్ఞానము అధికముగా వ్యాపించియున్నది ప్రాచ్య సౌకర్యములు లేవు. స్త్రీలస్థితి అసంతృప్తికరము హరిజనులనుద్ధరించుటకు అన్నిను అటంకములు

ఇట్టి దుస్స్థితిలోనే వలగుచున్న ప్రజలకు వారికష్టములు వారికసున్నలను పట్టునట్లు తెల్పమైన ప్రచారము చేయుట అవసరము అని రెండు ఉపన్యాసములలోను సారాంశమై యున్నది

కచ్ వర్తకసభ

భుజులోనే కచు సంస్థాన వర్తకుల మహాసభ మే ౧ తేది మధ్యాహ్నము పూర్తియయ్యెను, కచు సంస్థానములో వర్తకమును అభివృద్ధిచేయుటకు మార్గములు మొదలగునట్టి వ్యాసారములు చేయబడినవి

ఉపన్యాసము చేయవలదు

సెట్ గోవిందదాసుకు ఇందూరు ప్రభుత్వమువారి ఆజ్ఞ

అఖిలభారత మహేశ్వరీ మహాసభయొక్క ౧౧ వ సమావేశమునకు అధ్యక్షుడగు సేట్ గోవిందదాసు సమావేశమునకు హాజరగుటకై అజ్మీరునకు పోవుచుండగా మార్గమధ్యమున ఇందూరులో ప్రజలు కోరుటచే దిగి ఉపన్యాసమిచ్చుటకై పోవుచుండెను ఆసమయమున సంస్థాన ప్రభుత్వాధికారులు గోవిందదాసు గారికి సంస్థానములోపల ఎచటగాని ఉపన్యాసమీయవలదని నోటీసు నందజేసిరి గోవిందదాసుగారు హోల్కారిగారి ప్రభుత్వము ఈవిధముగా ఎందుకు చేయవలెనా అని ఆశ్చర్యమాయెను ప్రక్కన బ్రిటిషు యిండియాలో వాక్స్వాతంత్ర్యము సంపూర్ణము అణగ ద్రొక్కబడినపుడు సంస్థానములలో మనవారు పరిపాలనచేయునట్టి రాష్ట్రములలో వాక్స్వాతంత్ర్యమునుకూడ నిరాకరించునంతటి ఈనిర్బంధము కాఠిన్యము ఎందుచేతనాయని వారాశ్చర్యపడిరి

ఇందూరులో వాక్స్వాతంత్ర్యమును నిరోధించుశాసనము ౧౯౩౦ లో చేయబడెను.

కచ్ కోత్వాలుగారి ఉద్వాసన

ప్రజలఅసంతృప్తియే కారణము

కచ్ నగర పోలీసుకమిషనరుగారి యెడ ప్రజలకు అసంతృప్తి యేర్పడుటవలన వారుతమ ఉద్యోగమునకు రాజీనామానీయవలసినదని కోరబడినారు

సుల్తానుపూరు కాల్పులవిచారణ

కాశ్మీర ప్రభుత్వమువారు మొన్నటిమొహరంలో సుల్తానుపూరులో పోలీసులు తుపాకులు కాల్పవలసిన అవసరమేర్పడెనాయను ప్రశ్నను గూర్చి విచారణచేయుటకై సంస్థాన హైకోర్టుయొక్క ప్రధాన న్యాయమూర్తియు, మరికొందరున్యాయమూర్తులును కలిసిన ఒకకమిటీని ఏర్పరిచిరి. ఇందు అనధికారులకు స్థానముండునోలేదో తెలియదు

లవణప్రసాదు విచారణ

లవణప్రసాదుపై జమ్ముగర సంస్థానపోలీసువారు మోపిన నేరముయొక్క విచారణ మే ౭ వ తేదినాడు ప్రారంభమయ్యెను ప్రాసిక్యూషను వైపునుండి నేరమును సమర్థించుట జరిగినతర్వాత న్యాయాధిపతి లవణప్రసాదుగారిని క్రాసు, పరీక్షచేయదలది నారాఅని యడిగెను లవణప్రసాదుయిష్టములేదనెను కోర్టువారు కోర్టుచాలించి లేచిపోవునపుడు లవణప్రసాదు తనపక్షమును రుజువుచేసి కొనగలననెను మరల మే ౨౫ వతేదికివేసిరి

శ్రీనగరులో హిందూ ముసల్మానుల కలహము

శ్రీనగరులో చట్టాబాయివద్ద ఖేరో దేవాలయమునకు చేరిన భూమివిషయమై యిదివరకు హిందూముసల్మానులకు జరిగిన వివాదమునుగూర్చి యిదివరకు సంచికలో తెలుపబడియుండెను ఏప్రిలు ౨౩ వ తేదినాడు హిందువులు తమభూములపై కచేరీలు చేయుచుండగా ముసల్మానులు కొందరు గుంపుగావచ్చి ఆక్షేపించిన విశేషమున్ను తర్వాత ఆడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు వచ్చి ముసల్మానులు న్యాయస్థానములో తమహక్కును స్థిరపరచుకొనుటకు తగిన ఏర్పాట్లకై ఒకవారముదోజుల వ్యవధి నీయవలసినదిగ ఏర్పాటు చేసిన వార్తయు ఇంతవరకు తెలిసినవే

ఇప్పటివిశేష మేమనగా మే ౨౪ తేదినాడు కొందరు ముసల్మానులు ఖేరోదేవాలయమునకు వెళ్లి [illegible] హిందువులకును ముసల్మానులకును సంఘర్షణము జరిగెను.

శ్రీనగరములోనికి బియ్యపు ఎగుమతి నిషేధింపబడుట

కాశ్మీర ప్రభుత్వము

కొన్ని ... ప్రాంతములోనికి బియ్యపు దిగుమతులను ... చూచుచుండి పక్కకు వారికి మాత్రము ఒక్కొక్కరికి రెండు మణుగుల చొప్పున బియ్యము దిగుమతి చేయుటకు ... ఏర్పాట్లు చేయబడినవి

నరేంద్రమండలి నుండి రాజీనామాలు

వార్త ఆసత్యమని బికనీరు మహారాజాగారు తెలుపుట

కొందరు సంస్థానాధీశులు వారికి యిష్టము కాని కొన్ని అ చారములను, ౧౯౨౮—౨౯ లో పాటియాలా మహారాజాగారు ఛాన్సెలరుగా నుండినప్పుడు బయలుదేరినవాటిని వదలివేయవలయునని కోరెదరనియు, అకోరిక తీర్చబడనిచో భోపాలు నవాబుగారును పాటియాలా మహారాజాగారును నరేంద్రమండలిలో తమతమ స్థానములకు రాజీనామా ల నిచ్చెదరనియు ఒకానొక ఢిల్లీ పత్రికలో ప్రకటింపబడిన వార్త అసత్యమని బికనీరు మహారాజుగారి ప్రైవేటు సెక్రెటరీ ఖండించుచున్నాడు

వింతలు, విశేషములు

33 గంటలసేపు ఈదుట

ప్రపంచమునందు దంతటను గొప్ప ఈతకాడనిపించు కొనిన పి. కె. ఘోషుగారు కాలుచేతులు బంధించుకొని అర ఘంటసే యీదగలిగిరి కాని యీమధ్య కాలుచేతులు పి. కె. ఘోషువలెనే బంధించుకొని కలకత్తాలోని కాలేజిస్క్వేరు చెరువులో ఏప్రిల్ ౨౯ ఆదివారము పుదయం ౯ గంటలకు యీతప్రారంభించిన మోతీదాసు అను యువకుడు మరుసటి సోమవారము రాత్రి మూడుగంటలవరకు (అనగా 3౦ గంటలు) యీదుచుండెను

పసుపువన్నె సూర్యకిరణములు

బీహారులో చినాపూరు పట్టిజిల్లాలో బిక్రాం గ్రామములో మొన్న ఏప్రిలు ౩౦ వ తేదీనాడు ఉదయము ౬-౪ గంటలకు ఆకాశమంతయు నల్లని మేఘములతో ఆచ్ఛాదింపబడియుండెను కొంతకాలమునకు దుమ్ము గాలివీచెను. మరికొన్ని నిముషముల తర్వాత సూర్యుడు ఉదయించగా కిరణములు పసుపువన్నె కలిగియుండెను, పడమటినుండి తీక్షమైన వేడిగాడ్పు ఒకటివీచెను జనులు ఆవేడిమిదెబ్బకు తాళజాలక ఆ లుబిడ్డలతో ఇండ్లవెలుపలికివచ్చి ఏమి యుపద్రవము రానున్నదోయని భయముతో విటునటు పరుగెత్తసాగిరి. ఈవిధముగా ౨౦ నిముషముల కాలముండివపిమ్మట సాధారణపరిస్థితు లేర్పడెను

నెత్తురు వర్షము

గోరఖ్పూరులో ఈమధ్య నెత్తురువర్షము కురిసినట్లు తెలిసియుండెనుగదా పరల ఇపుడు ఇటలీనుండి ఒకవార్త అట్టిదే తెలియుచున్నది ఒకపల్లెలో పదేండ్ల బాలికయొకతె అల్ప్సుకొండలమీద మబ్బులుకమ్ముట చూచి వర్షము రాకముందే ఇంటికిపోవుటకై బయలుదేరెను. ... వర్షము ప్రారంభమయ్యెను నీటిబొట్లు చూడగా నెత్తురు వన్నెకలదై యుండెను. అబాలిక నెత్తురువాన కురియుచున్నదని గ్రామస్థులకు చాటునప్పటికి గ్రామస్థులుచూచి యుద్ధమో అట్టిది మరేదైన నుపద్రవమో రానున్నదని భయపడిరి

ఒక స్త్రీముఖమునుండి తేజస్సు వెలువడుచుండుట

౧౯౨౮ మార్చిలో ఆమెకు ౧౬ మందితల్లి ఆమె రెండుసెలలరోమ్ము పడిసెమునకై చికిత్సను పొందుచుండగ ఆమెయందు ఇపుడొక అమానుషలక్షణము కనిపించుచున్నది పదిపండ్రెండు రోజులక్రిందట ఒకనాటిరాత్రి నర్సుఒకను ఆమె నిద్రలో మాట్లాడుచుండుటను గమనించెను. ఇది కరిగినగంటతర్వాత నెండివంటికాంతి ఆమెముఖముచుట్టును కనుపించెను. ఈకాంతి ఎడమప్రక్కను కనుపించెను నర్సు డాక్టరును పిలుచుకొని వచ్చునంతలో కావలివాండ్రు కూడ ఆకాంతివలయమును అప్పుడప్పుడు కనబడగా చూచిరి ఆమె యింకను నిద్రపోవుచునే యుండెను ఇదేవిధముగ ప్రతిరోజు రాత్రియు కనుపించుచుండెను డాక్టర్లు శమనింపగా తేజస్సు ఆమె హృదయమునుండి వచ్చుచున్నట్లుండెను డాక్టర్లకు దీనియర్థమేమైనది తెలియుటలేదు

దయానంద స్వామి తేజోవలయము

కిట్ నాటర్ స్టాండు విశ్వవిద్యాలయమునందు దయానంద స్వామి హిందూవేదాంతమునుగూర్చి ఉపన్యసించుచుండగా అస్వామి శిరస్సుచుట్టు తేజస్సుగల్గి అమానుష సాధారణమైన విశ్వస్వరూపమొకటి కన్పించెనని అప్పుడు సభలో నుండినవారు ఇపుడు హిందూపత్రికకు వ్రాయుచున్నారు. స్వామివారెవరో తమకు యోగులకర్త యన్నట్లు చెప్పుటలేదు

షికార్పురములో ౨౦ యేండ్ల ముసల్మానును కొకనిని అపట్టణపు మేజిస్ట్రేటు ఏవేళ అప్పుడు దొంగిలించినావని నేరమును విచారించుచు అడుగగా ముద్దాయియగు అ ముసల్మానుడు ,,అయ్యా, నాబిడ్డను ఆకాశవాణే ముఖ్య జీవనాధారము ఇతడు పుట్టగానే ఇతనితల్లి మరణించియుండెను” అని జవాబుచెప్పెను

అమెరికాను మొట్టమొదలు కనిపెట్టినది హిందువులే

౫౦౦౦ ఏండ్లకు పూర్వము మతస్థాపన

గతమాసమున బొంబాయిలో పండితజైమిని అనువాడు యపూర్వవిషయములతో గూడిన యుపన్యాసమిచ్చిరి ఏమన — కొలంబసు అనువాడు ౪౫౦ ఏండ్లక్రిందట అమెరికాను కనిపెట్టెనని పాశ్చాత్యులు చెప్పుకొందురు. ఇది నిన్న మొన్నటసంగతి కాని ౫౦౦౦ ఏండ్లకంటెయూ పూర్వమే యీ అమెరికాను హిందూ ఆర్యులుకనిపెట్టి వలసపోయి, వ్యాపారముచేసి మతస్థాపనచేసిరి. ఇటీవల ౧౯౨౨ లో ఆలవం డర్ మిల్ అనువాడు అమెరికాలోని ఓహియో స్టేటులో భూమినిత్రవ్వించి చూడగా పది అడుగులలోతున నొకనాణెము దొరికినది దానిని పరిశీలించిచూడగా దానిపై ,,ఉత్తానపాద” అను నామమున్నది. (ఉత్తానపాదుడు ధ్రువునితండ్రియని ప్రసిద్ధిగాంచినవాడు) ఇతడు సూర్యవంశపురాజు ౫౦౦౦ ఏండ్లకు పూర్వముండినవాడు

పీకాక్ అనువాడు తన ,,ఇండియా ఇన్ గ్రీస్” అను గ్రంథములోనిట్లు వ్రాసినాడు ,,పెరూ (దక్షిణ అమెరికా భాగము) దేశస్థులు తమరాజులు సూర్యవంశపువారని గర్వింతురు వారిపండుగలలో గొప్పపండుగు ,,రామసీతా” పండుగ. (సీతా అనునది సీతాసు అపభ్రంశము) దీనినుండియు హిందువులీదేశమున తమ మతవ్యాప్తి చేసినట్లు విశదమయ్యెడి

(౩) మెక్సికో (అమెరికా దక్షిణభాగము)లో ప్రాచీన దేవాలయముల శిల్పమంచు హిందువులయొక్కయు, జావా [యవద్వీపము] లోని వారియొక్కయు శిల్పముల బోలియున్నవి. బుద్ధుని విగ్రహములుకూడ మెక్సికోలో కొన్ని ప్రాంతములలో దొరికినవి.

(౪) ప్రాచీన హిందువులు సముద్రముమీదుగా భూమిమీదుగా అమెరికాకు పోవుమార్గము నెరిగినవారు. సముద్రములో సింహళము బంగాళా ఖాతముల మీదుగా జావా, బోర్నియో చీనా సముద్రమునుండి తర్వాత మెక్సికోకు పోవుచుండిరి. భూమిమీదుగా చీనా రష్యాయానుండి బేరింగుసంధి మీదుగా అలాస్కాకు అటనుండి మెక్సికోకు పోవుచుండిరి. ఆకాలమున బేరింగుసంధి లేకుండెను.

(౫) టైలరు తన మానవ ప్రాచీనచరిత్రలో నిట్లు చెప్పుచున్నాడు. ఉత్తర అమెరికాలోను ఇండియాలోను కూర్మావతార విశ్వాసముండెను భూమి కూర్మముపై నిలిచినదనియు, అకూర్మము యించుకులోనికి మునిగినా ప్రళయము వచ్చుననియు వీరివిశ్వాసము ఇదేవిధముగా నీరెండుదేశములందును సర్పపూజలుండెను మరియు పరకాయ ప్రవేశమును గురించి వేదాంత విశ్వాసములగురించియు నీరెండుదేశములలో సమానమైన విశ్వాసముండెడిది ఇవన్నియునుజూచి హిందువులబోధ విశేషముగా అమెరికాలో వ్యాపించెనని విశదమయ్యెడి (పాచీనమందు పశ్చిమ అమెరికాలోని ,,మయ” జనులు తమ పురాణములలో, ఆచారములలో, వేషములలో, విశ్వాసములలో కుడవి పాదరక్షలువేయుటలో నన్నిటను హిందువుల బోలియుండిరి దీనినిబట్టి వీరు హిందువులనుండి యేయుత్పత్తియైరని తెలిసెడి మహాభారతమున ఇతర పురాణములందును నీదేశమును ,,పాతాళ”దేశము అని వ్యవహరించిరి, ఇచ్చట వ్యాసుడు, అర్జునుడు పోయినట్లు పురాణములందు చెప్పినారు.

(౬) ఏషియాటిక్ రిసర్చస్ మొదటసంపుటములో మెక్సికనులు సగముమనిషి, ఏనుగుతలగల దేవుని పూజించుచుండిరని వ్రాసినారు, అనగా గణపతిని పూజించిరని యర్థము.

ఇట్లు నానావిధముల ప్రాచీనార్యులే అమెరికాను కనిపెట్టి స్థాపించి తమజనులనచ్చటికి వలసపంపి వృద్ధిచేసిరని రూఢముగా బుజువగుచున్నది.

ఇటీవలనె పెట్రిఖ్ గ్గెడ్డిస్ అను అమెరికాలోనివాడొక్క సద్ప్రాంతిమందలి నాయకుడును నగరనివాసి న్యూయార్కు పట్టణములో నొక కాలేజీని స్థాపించినాడు వానికి ౧౦ లక్షల డాలర్లు అనగా సుమారు ౩౦ లక్షల రూపాయీలు దానముచేసి ఒకబోర్డు నేర్పాటుచేసినాడు దానిని మెంబర్లు రాక్వెల్, బ్లూంఫీల్డు, కెయిల్, మార్గన్ జగదీశచంద్ భట్టి అను పండితులు. వీరుఇారతను ఆర్యులకు అమెరికనులకును గల సంబంధాదిచారిత్రక మత విషయములను పరిశోధించుటకై నియమింపబడినారు

ప్రకటన

అజ దప్తరు పింగిలి వేంకటరామా రెడ్డి దేశముఖు సుల్తానుబజారు హైదరాబాదుదక్కను చ ౨౯ ఖుర్దాదు ౧-౪౩ ఫ.

దీనివలన అందరికి తెలియజేయుట యేమనగా—రెండుకిత్తాల భూమి 72842 చ. గజముల విస్తీర్ణముగలది, ఆలీజనాబు నవాబు హాజీ మహమ్మదువలీ దాద్ఖాన్ సా. మందోజ వకీ. శే. నవాబు గులాంఅహమదు ఖాన్ సా జమాదారువ జాగీరుదారు సాకీన్ మకర్కోటు హైదరాబాదుగారిది వారివద్ద ఖరీదుచేసినాను. బయానా యిచ్చి బైనామకొరకు యకరారునామ తీసుకొనబడినది. ఒకవారము రోజులతర్వాత తక్కిన రకముయిచ్చి బైనామారిజిస్టరు చేయించుకొనబడును.

ఒకవేళ ఈబయనామ విషయములో ఎవరికిగాని ఏదైన ఆక్షేపణయున్నయెడల అనగా సదరుభూమిలో హిస్సాగాని లోగా యెవరికైనా బైగాని రహీన్ గాని మరి ఏవిధమైన ఆక్షేపణగాని యున్నయెడల ఒక వారమురోజులలోగా నాకు దాని తప్సీలి యిత్తిలా యివ్వవలసినది. ఎందునగా ఆయాక్షేపణ విషయమై తగుపరిష్కారముచేసి బై చేయించుకొనబడును. ఏఆక్షేపణయు రానియెడల, ఎవరికిని ఇందులో పుజరులేదని తలంచి విక్రయము చేయించుకొనబడును. తదుపరి ఎవరి ఆక్షేపణయు చెల్లనేరదు.

బైచేయించుకొనబడిన భూమియొక్క వివరములు —

[౧] మొదటికిత్తా—నాదిమోట్ లేక రాఘబావిలి, వాకెకుంట గోషామహాలు మహాల సుమారు ౭౯౬౧౯ చ గజములు (ఇది ప్రతాపభాగునమను, మార్వేఅర్డు లుగపూరు సాహెబు దునుమగారి అర్దారుఖానాకు వెనుకఉన్నది)

దీనికి ఉత్తరమున సడకను, మురుగు నాలాయున్నది, వకీ. శే. అబ్దులుగపూరుఖాను సాహెబు దునుమగారిభూమి.

తూరుపు. కీ. శే. అబ్దులుగపూరుఖాను సాహెబుగారి భూమి

దక్షిణము. ప్రతాపబాగు.

పడమర. అబ్దులు హైషమా సాహెబు ఖల్ఫ్ అల్లాదకీగారి స్వంతమగు ఫెరోజాబాగు

[౨] రెండవకిత్తా—కట్టెలమండి పేరుగలది. గాజరు మసీదువద్ద, వాకె కుంట గోషామహాలు సుమారు ౪౬౮౬౮ చ. గజములు (ఖుశ్బూ మర్దిలతో సహా)

దీనికి ఉత్తరమున గౌసుపూరాయున్నది,

తూరుపున ఫస్టు ఇన్ఫెంటరీ క్యాంపు లైనున్నది

దక్షిణమున గోషామహాలు సడకను

పడమట దరగా కోడుమ్మగలవు.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన మూలధనము	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు ,,	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకుతో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము [illegible]లకు రూ ౧-౦-౦ రూ ౩-౦-౦ అంతతగ్గు మొత్తపుప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు [illegible]వగల పాలిసీలను క్రమముగా యివ్వగలము

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుం డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

[illegible]ములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు

[illegible]సిడెన్సీరోడ్డు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్)

పాలిసీలు హాలీనా సెములో నివ్వబడును

స్టార్ పాలిసీలు రద్దుకానేరవు పట్టాలు హాలీలో జారీచేయబడును అపాయకాల విస్తరణ, ఆకస్మిక ప్రమాద మరణము వలన రెండింతలలాభము, శాశ్వత అశక్తతలాభములు, నరశమైన సరెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన బోనసులు, యింకను యెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూరెన్సు

కంపెనీలిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి — హనుమకొండ (దక్కను)

పి యస్ శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
ప్రొవిజనల్ ఆర్గనైజర్
c/o గోలకొండ పత్రిక

—చదువుకొన్న ఏజంట్లు కావలెను —

చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును (గనేరియా సెగ)వ్యాధికిని

క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనో కిల్లర్ (రిజిష్టరు)

GONO KILLER

ప్రమములు చూచి మోసపోకుడు ,కోడి" మార్కు గమనింపుడు,

ఈ యౌషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని యెడలను, యింజక్షనులవలనను వాక్సినులవలనను గూడ లాభము లేకపోయిన యెడలను కడపటి ప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు ఎక్కుయేండ్లనుండి యున్నను లేక క్రొత్తగాకలిగినను ఏర[illegible] మను సెగ సంకటమైనను మరెట్టి మూత్రవ్యాధులైనను స్త్రీలకైనను పురుషులకైన ను గనోకిల్లరు తప్పక గుణమిచ్చును మూత్రము ధారాళిగా వెడలును మూత్రముపోవుచున్నపుడు మంటతగ్గిపోవును మూత్రనాళి మునందలి వాపు పోవును సెగ [illegible](గనోరాకసు) వలన మూత్రము బొట్టుగానుండుట మేహరోగమువలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు మూ[illegible]ద్వారము యొక్క వాపు మూత్రద్వారము యొక్క చుట్టునుండు పోరలయొక్క వాపు మూత్రాశయముయొక్క వాపు [illegible]యొక్క వాపు [illegible] స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు [illegible] (సెగ) పోవుట మూత్రవ్యాధులు మున్నగునవి [illegible] ౩౦ మాత్రలుగల [illegible] ౩-౦-౦ [illegible] చార్జిప్రత్యేకము

కృత్రిమములుచూచి మోసపోవకుడు మా „ రుంజు" మార్కు గమనింపుడు

అడ్రసు:— **డాక్టరు డి. యన్ - జస్సాని** గిర్గాం వెనుక రోడ్డు బొంబాయి ౪

Agent — D J PARIKH & Co, Station Road, Secunderabad

అపాయశకునము

భోజనమునకు అరుచి [illegible] [illegible] మనస్సులో వ్యాకులబద్ధము మొదలగునవి

అపాయశకునములు

రోగియొక్క శత్రువు అనెడు ఆమా (క్షేమైన జీవితము ను నాశము చేయుటకు త్వరత్వరగా సమీపించుచున్నాడని ముందుగా రోగికి హెచ్చరించుటకు ఇవి చాలును పైజెప్పినట్లు బాధలలో ఏదగాని సుగుర్వృత్తులవల్ల నిన్ను బాధించుచున్న యెడల జీవితమును, కుటుంబమును, దేశమునకు కూడ ఉపయుక్తమైనట్లు చేసికొనుటకు

ఆతంకనిగ్రహమాత్రల

వలన రక్షణము పొందుట మంచిది ౩౨ మాత్రలుగల డబ్బాకు వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,

హెడ్ ఆఫీసు
జమ్నగర్ (కథియవార్)
బ్రాంచి ఆఫీసు
[illegible], బొంబాయి, మద్రాసు

క్రొత్తరికార్డులు

I నెం FT 3192 రు శ్రీపతే —రెండుభాగములు—బ్రహ్మశ్రీ అణ్ణామలై భాగవతర్ (తిరువణ్ణామలై)పురం II నెం FT 3193 రు, సరస సౌభాగ్య" — ఘంటసాల బలరామయ్యగారు నెల్లూరు రంగారంగ' (భజన)—ఘంటసాల సోదరులు, నెల్లూరు III నెం FT 3194 రు [illegible] గోకులకుభూషణ"—మాస్టర్ ఎస్ ఆర్ పీతాంబరము, బెంగళూరు IV నెం FT 3195 రు, కాలము మారెనన్న" అవామినపడు [హాస్యము]— [illegible] మద్రాసు V నెం FT 3196 రు సమస్యాకొరు—శ్రీయుత వి నాగయ్య డి శ్రీనివాసాచారి శే సి రామస్వామి అయ్యంగార్లు శ్రీయుత వి ఆర్ [illegible] ఎస్ ఆర్ పీతాంబరము, బి ఎస్ పుట్టప్పగార్లు VI నెం FT 3631, [illegible]"—ఆరణి సత్యనారాయణ

కేటలాగు ఉచితముగా యివ్వబడును

అడ్రసు — బి జి చిపులిగి

గోషామహల్-హైదరాబాదు (దక్కను)

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంధములు

హిందువుల పండుగలు	1 8-0
ఉచ్ఛ్వాసనిశ్వాసనాటకము	0 12 0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-
సింహోద్ధరణ	0 6 0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0 1 0
సుధాలహరి	0 2-0
జీనికంటిరాము శతకము	0-1-0
బమ్మెర పోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్నచరిత్ర	0-0 6
రఘునాథ	0 1 6
చారుమీనారు	0 1 [illegible]
[illegible]చముల చరిత్ర	[illegible]
హాలీకల్లాను జా[illegible]	0 2 0
[illegible] 100	[illegible]
బ్రాంచీనోట్లు ,,	2 [illegible]

వలయువారు,—
గోలకొండపత్రికాకార్యాలయము [illegible]
[illegible]

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు — "మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుము

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy